# ఈనాడు విజయనగరం

సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు


**మెమొరీ కార్డు ప్రాణం తీసింది**

పుట్టిన రోజు వేడుకలు.. సరదాగా అంతా కలిశారు.. సంతోషంగా గడిపారు.. ఇంతలోనే ఓ చిన్న కారణం నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది.. మెమొరీ కార్డు విషయంలో తలెత్తిన వివాదం ఏకంగా హత్యకు దారితీసింది. క్షణికావేశంలో కత్తితో దాడి చేసి ఓ వ్యక్తి జీవితాన్ని కడతేర్చాడు. మెంటాడ మండలంలో జరిగిన ఈ సంఘటన సంచలనం సృష్టించింది. వివరాలు ప్రధాన సంచికలో..



పొట్టియ్య మృతదేహం





గజపతినగరం ఎస్సీ బాలికల వసతిగృహంలో కళాశాల బాలికల వసతిగృహం నిర్వహిస్తున్నారు. దీనిలో 23 మంది చేరారు. వీరితో పాటు 80 మంది పాఠశాల బాలికలు ఉండడంతో వసతుల సమస్య ఉంది.

# ఎవరో ఇవ్వాల్సిందేనా?

## ..ఉండేందుకు చోటు ..తినేందుకు తిండి!

- అధ్వానంగా కళాశాల ఎస్సీ విద్యార్థుల వసతిగృహాల నిర్వహణ
- కానరాని బియ్యం సరఫరా.. తప్పని భవనాల కొరత
- అప్పుచేసి భోజనాలు.. చేరికపై కొరవడుతున్న ఆసక్తి

గజపతినగరం, న్యూస్‌టుడే

ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, డైట్, బీఈడీ... ఇలా అన్ని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం తాజాగా పది వసతిగృహాలను ఏర్పాటు చేసింది. వీటికి ఎలాంటి వసతులు లేకపోవడంతో విద్యార్థులెవరూ పెద్దగా చేరడం లేదు. ఇప్పటికే ఉన్న పాఠశాలస్థాయి వసతిగృహాల నుంచి బియ్యం, వసతి అప్పుగా పొందాయి. దీంతో(మిగతా 15వ పేజీలో)



చీపురుపల్లి ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహాన్ని పాఠశాల బాలుర వసతిగృహంలో నిర్వహిస్తున్నారు. నీటిసౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు స్నానాలకు బయటకు వెళ్తున్నారు. ఇక్కడ అనేక సమస్యలు ఉన్నాయి. దీంతో చేరేందుకు ఎవరూ ముందుకురావడం లేదు.

## గూడు కట్టేసుకుంది

ఇప్పుడైనా ఎప్పుడైనా ఏ పేజీ తిరగేసినా
మనకు కనిపించే సన్నివేశాలే కళ్లకు కడతాయి..
అందుకే మన తాతల తాతలకు నచ్చింది
ఇప్పుడు వారి మనవల మనవళ్లకూ నచ్చుతోంది..
తెలుగు సాహిత్యంలో మరెవరికైనా
అనితరసాధ్యమనిపించే మణిపూసగా చరిత్రకెక్కింది..
అచ్చంగా ప్రజల మనసుల్లో గూడు కట్టేసుకుంది
తెలుగింటికి మణిహారమై కొలువుదీరిపోయింది...

- ఈనాడు, విజయనగరం



కన్యాశుల్కం నాటకం ప్రదర్శితమై 125 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనాలు మధ్యపేజీల్లో...





బొబ్బిలి కోటలో ఆదివారం తెదేపా జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముందు కేంద్ర మంత్రి అశోక్ తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

- వివరాలు... 15





## 3లో కడుపులోనే కన్నబిడ్డ.. ఆసుపత్రిలో తల్లి...

గంటల వ్యవధిలోనే మాతా శిశువుల మృతి



వ్యాధుల్లో 80 శాతం పారిశుద్ధ్య సమస్యల కారణంగా వస్తుంటాయి. ఇంటి చుట్టూ చెత్త పేరుకుపోవడం, మురుగు పారకపోవడంతో దోమలు, ఈగలకు కేంద్రాలవుతున్నాయి. ఇవే ప్రాథమికంగా వ్యాధులకు కారణమవుతున్నాయి.

"పంచాయతీలకు వచ్చే సాధారణ, గ్రాంట్ల నిధుల నుంచి 15 శాతం వరకు పారిశుద్ధ్య పనులకు ఖర్చు చేయొచ్చు ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల్లో అవసరం మేరకు వెచ్చించవచ్చు. కాని పాలక వర్గాల ఆ విధంగా ఖర్చు చేసినట్లు కనిపించడం లేదు."

**ఈ చిత్రంలో** కనిపిస్తున్నది చీపురుపల్లి మేజరు పంచాయతీలోని పోలీస్ స్టేషను రహదారి ప్రాంతం. దుకాణాలు, ఇళ్ల మధ్య కాలువలో పూడిక తీయకపోవడంతో ఇలా నిండిపోయింది. విపరీతమైన దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వైపు వెళ్లేవారంతా ముక్కు మూసుకోవాల్సిందే.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ అంటూ ఒక పక్క ప్రచారం, కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నా..క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. మేజరు పంచాయతీల్లో పాలక వర్గాలకు పరిశుభ్రత పట్టడం లేదు. జిల్లాలో పురపాలక సంఘాల తరువాత పట్టణ వాతావరణం కలిగిన పెద్ద పంచాయతీల్లోనూ పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇక్కడే ఇలా ఉంటే గ్రామాల సంగతి చెప్పనక్కర్లేదు. ఆదివారం 'న్యూస్‌టుడే' బృందం జిల్లాలోని మేజరు పంచాయతీల్లో పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించింది.**

| మేజరు పంచాయతీ | జనాభా | ఆదాయం (రూ.లక్షల్లో) |
|---|---|---|
| చీపురుపల్లి | 28000 | 98 |
| ఎస్.కోట | 28000 | 90 |
| కొత్తవలస | 23000 | 120 |
| కొండపాలేం (గరివిడి) | 17000 | 30 |
| గజపతినగరం | 8,600 | 12 |
| పెదభోగిలి | 7000 | 6 |
| జామి | 11,356 | 26 |
| భోగాపురం | 9,300 | 50 |
| రామభద్రపురం | 11,200 | 25 |
| ధర్మవరం | 5,500 | 12 |
| మక్కువ | 8000 | 20 |
| తెర్లాం | 5,793 | 5.2 |
| కురుపాం | 9,402 | 8 |
| ఎల్.కోట | 4,759 | 8 |

మక్కువ



మక్కువ మేజరు పంచాయతీ పరిధిలో రోజులు గడిచినా పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో తపాలా కార్యాలయం సమీప వీధిలో రహదారికి ఇరువైపులా చెత్త ఇలా పేరుకుపోయింది.

# పరిశుభ్రతను మురుగులో కలిపేశారు

**న్యూస్‌టుడే పరిశీలన**

- పారిశుద్ధ్యంపై దృష్టి సారించని మేజరు పంచాయతీలు
- కాలువల్లో పూడికతీయక పేరుకుపోతున్న చెత్త

**చీపురుపల్లి, బృందం, న్యూస్‌టుడే**

జిల్లాలో నాలుగు పురపాలక సంఘాలు, నగర పంచాయతీ తరువాత అతి కీలకమైనవి మేజరు పంచాయతీలే. జిల్లాలో మొత్తం 921 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 15 వరకు మేజరు పంచాయతీలున్నాయి. చీపురుపల్లి, ఎస్.కోట, కొత్తవలస, కొండపాలేం (గరివిడి), గజపతినగరం, రామభద్రపురం, కురుపాం, జామి వంటి పంచాయతీల్లో అధిక జనాభా ఉంది. అభివృద్ధి సంగతి అటు ఉంచితే అన్నింటి కన్నా అతి ప్రధానమైన పారిశుద్ధ్యం విషయంలో రోజులు మారినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. రోజు రోజుకు పరిస్థితి మరింత దిగజారుతుంది. గతానికి భిన్నంగా పంచాయతీల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. స్వచ్ఛభారత్ అంటూ పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటు, సిమెంటు రహదారులు, కాలువల నిర్మాణం వంటివి చేపట్టి గ్రామాలను భౌతికంగా మార్పు చేస్తున్నా పారిశుద్ధ్య సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదు. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

## పెద్ద మేజరు పంచాయతీల్లోనూ ఇదే దుస్థితి

జిల్లాలో ప్రధానంగా పట్టణ వాతావరణం కలిగిన చీపురుపల్లి, ఎస్.కోట, కొత్తవలస, గరివిడి, గజపతినగరంలో కూడా ఈ సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఆర్థిక సంఘం నిధులతో పాటు, సొంతంగా సమకూర్చుకునే సాధారణ నిధులు పుష్కలంగానే ఉంటాయి. పంచాయతీ పాలనలో ప్రధానమైంది పారిశుద్ధ్య పనుల నిర్వహణ. దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపితే ప్రజలను వ్యాధుల నుంచి దూరం చేయొచ్చు. కాని పాలక వర్గాలు దీనిపై దృష్టి సారించడం లేదు.

● చీపురుపల్లి మేజరు పంచాయతీలో 30వేల వరకు జనాభా ఉండగా... ఏటా వివిధ గ్రాంట్లు, సాధారణ నిధులు కలిపి రూ.98 లక్షల వరకు ఆదాయం వస్తుంది. దీంతో పాటు 14వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి సంవత్సరం రూ.50 లక్షలలు నిధులు వస్తాయి. ఇక్కడ 43 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. రామాంజనేయకాలనీ, శెగిడివీధి, పోలీస్‌స్టేషను రహదారులతో పాటు శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తప్పడం లేదు.

● ఎస్.కోట పంచాయతీకి సాధారణ నిధులు ఏడాదికి రూ.90 లక్షలు, 14వ ఆర్థిక సంఘం రూ.50లక్షలకు పైగా అందుబాటులో ఉంటాయి. కాని ఇక్కడ పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం లేదు. 42 మంది శాశ్వత, తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ప్రధాన ప్రాంతాల్లో ఆడపాదడపా శుభ్రం చేస్తున్నా శివారు ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తీత, చెత్త ఎప్పటికప్పుడు ఊడ్చడం లేదు.

● కొత్తవలసలో సాధారణ నిధులు, గ్రాంట్ల ద్వారా ఏటా రూ.120 లక్షల వరకు వస్తుంది. దీనికి తోడు ఆర్థిక సంఘం నిధులు కేటాయిస్తున్నారు. పంచాయతీ పరిధిలో 18 శివారు గ్రామాలున్నాయి. ఆధిక ఆదాయం వస్తున్నా పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో పాలకవర్గం అశ్రద్ధ వహిస్తుంది.

## అధికారులకు ఆదేశాలిచ్చాం

ప్రతి వంద మీటర్ల కాలువలో మురుగు తొలగించడానికి 20 పనిదినాల నిధులు పంచాయతీ ద్వారా ఖర్చు చేసి పనులు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాటిని అమలు చేస్తాం. ఈఓపీఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శి, శానిటరీ ఇన్‌స్పెక్టరు ప్రణాళిక తయారు చేసి పారిశుద్ధ్య సిబ్బందిచే వీధులను శుభ్రం చేయించాలి.

**-బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి**

గజపతినగరం



జడ్పీ పరిషత్తు రహదారిలో మేదరవీధి కూడలిలో పేరుకుపోయిన చెత్త ఇది. ఇక్కడ విపరీతమైన దుర్వాసన వెదజల్లుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. 14 మంది కార్మికుల్తున్నా కాలువలను సక్రమంగా శుభ్రం చేయడం లేదు.

కొత్తవలస



బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద చెత్త పేరుకుపోయి ఆధ్వానంగా తయారైంది. ఇక్కడ చెత్తను ఊడ్చడంలోను, కాలువల్లో పూడిక తీయడంలోనూ జాప్యం జరుగుతోంది.

ఎస్.కోట



ఎస్సీ కాలనీలో కాలువలో పేరుకుపోయిన మురుగు ఇది. పట్టణంలో శివారు ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులు సర్వ సాధారణమయ్యాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది

రామభద్రపురం



పాడైన కాలువలను మరమ్మతులు చేసే నాథులు కరవయ్యారు. దీంతో మురుగు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. వర్షం పడితే కాలువలో మురుగు రోడ్డు మీదకు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తోంది

సీతానగరం



సీతానగరం మండలం పెదబోగిలి మేజరు పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో కుప్పలుగా చెత్త ఇలా పేరుకుపోతోంది.

కురుపాం



ఈ దుస్థితి కురుపాం మేజరు పంచాయతీ పరిధిలోని శివ్వన్నపేట గ్రామంలోనిది. ఇక్కడ మురుగు పారేందుకు కాలువ లేకపోవడంతో రహదారి పక్కన పారిశుద్ధ్య లోపం కనిపిస్తోంది.

గరివిడి



పారిశ్రామిక ప్రాంతమైన గరివిడి మేజరు పంచాయతీలోని ఉపాధ్యాయ కాలనీలో కాలువల్లో పూడిక తీకపోవడంతో పేరుకుపోయిన చెత్త ఇది. పట్టణంలో చాలా చోట్ల కాలువలు, రహదారులదీ ఇదే పరిస్థితి నెలకొనడంతో ప్రజలు దోమలతో ఇబ్బంది పడుతున్నారు

# అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలి

**విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే:** సీపీఎస్ రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ.సదాశివరావు డిమాండ్ చేశారు. ఆదివారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలీనియం మార్చ్ ఓపీఎస్ పునరుద్ధరణకు పోరుబాట కావాలని పిలుపునిచ్చారు. పదవీ విరమణ తరువాత ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు డి.ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సి. రాజు, బలరాంనాయుడు, వెంకటనాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సదాశివరావు

# సీపీఎస్‌పై యూటీఎఫ్ దీర్ఘకాల పోరాటం

**విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే:** 2004 సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి యూటీఎఫ్ సీపీఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతుందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము తెలిపారు. ఆదివారం యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దుకు ఏ సంఘం నిర్వహించిన పోరాటానికి తమ మద్దతుంటుందని స్పష్టంచేశారు. సెప్టెంబరు ఒకటో తేదీన సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన మిలియం మార్చ్‌కు సంఘం పరంగా సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.శ్రీనివాసరావు, అల్లూరి శివ వర్మ, కె.శేషగిరి, రమేష్‌చంద్ర పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమను నమ్ముకోండి... విజేతలవ్వండి...

- మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు
- నకిలీ పత్రాలు సమర్పిస్తే శిక్ష తప్పదు
- ఎంపిక మొత్తం ఉచితమే
- అక్టోబర్ 6 నుంచి 17 వరకు జిల్లా కేంద్రంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ
- న్యూస్‌టుడే 'ముఖాముఖి'లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ డైరెక్టర్ కల్నల్ శశాంక్ వర్మ



విజయనగరం అనగానే అక్టోబర్‌లో జరిగే పైడితల్లమ్మ జాతర గుర్తుకు వస్తుంది. అటువంటి జాతరను తలపించే మరొకటి ఈ ఏడాది విద్యలనగరమైన విజయనగరంలో జరగనుంది. దేశం కోసం పనిచేసే నిరుద్యోగ యువతను ఆర్మీలో తీసుకునే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం జరగనుంది. ఆరు జిల్లాలకు చెందిన సుమారు 50వేల మందికిపైగా నిరుద్యో యువత రిక్రూట్‌మెంట్‌కు తరలిరానున్నారు. దరఖాస్తులు స్వీకరించడం మొదలు.. హాల్ టిక్కెట్లు జారీ వరకు అంతా అంతర్జాలం(ఆన్‌లైన్) ద్వారానే జరగనుంది. ఈ నేపథ్యంలో రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనే యువత ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి..? ఎలా సన్నద్ధం కావాలి వంటి అంశాలపై రిక్రూట్‌మెంట్ డైరెక్టర్(విశాఖపట్నం) శశాంక్ వర్మ ఇటీవల విజయనగరం వచ్చినప్పుడు 'ముఖాముఖి'లో ఇలా పంచుకున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

**ప్రశ్న: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఎప్పుడు జరగనుంది.. ఎక్కడ నిర్వహించనున్నారు..?**

**సమాధానం:** అక్టోబర్ 6 నుంచి 17వ తేదీ వరకు విజయనగరంలో గంటస్తంభం సమీపంలోని రాజీవ్ క్రీడా మైదానంలో జరుగుతుంది.

**? ఎన్ని జిల్లాల అభ్యర్థులు పాల్గొంటారు..? ఎంత మంది వచ్చే అవకాశం ఉంది..?**

☛ ఆరు జిల్లాల నుంచి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం యానాం కూడా ఉంది. ఈ ప్రాంతాల నుంచి సుమారు 50వేల మంది వరకు హాజరుకానున్నట్లు గతంలో జరిగిన రిక్రూట్‌మెంట్ ర్యాలీ అనుభవంతో చెప్పగలం

**? గతానికి, ఇప్పటికీ ఎంపిక ప్రక్రియలో తేడాలు?**

☛ గతంలో అభ్యర్థులు నేరుగా దరఖాస్తులు పట్టుకొని మైదానానికి వచ్చేవారు. ఇప్పుడలా కాదు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు స్వీకరిస్తాం. వారి అర్హతల ప్రకారం ఆన్‌లైన్‌లోనే హాల్ టిక్కెట్లు మంజూరు చేస్తాం. దానివల్ల హాల్ టిక్కెట్ ఉన్నవారు మాత్రమే ఈసారి హాజరవుతారు. దీనివల్ల అనవసరంగా వచ్చే అభ్యర్థుల సంఖ్య చాలావరకు తగ్గుముఖం పడుతుంది. www.joinindianarmy.comలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేటప్పుడు hq rtg zone, chennaiలో పేర్కొన్న ఆదేశాలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు www.joinindianarmy.nic.inలో చూడొచ్చు. ఎప్పటికప్పుడు నిబంధనలు, అర్హతలు మారే అవకాశం ఉంటుంది కాబట్టి అభ్యర్థులు వెబ్‌సైట్‌లో చూస్తూ ఉండాలి.



**? దరఖాస్తులు ఏ తేదీ నుంచి ఎప్పటిలోగా పెట్టుకోవాలి..?**

☛ దరఖాస్తులు ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 20వ తేదీలోగా చేసుకోవాలి. అర్హత బటి వారికి హాల్ టిక్కెట్లు(అడ్మిన్‌కార్డులు) సెప్టెంబర్ 20 తేదీ తరువాత జారీ చేస్తాం.

**?: క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు క్రీడా కోటాలో ఏమైనా అవకాశం కల్పిస్తారా..?**

☛ క్రీడల్లో గత రెండేళ్లలో అంతర్జాతీయ క్రీడల్లో భారత జట్టు కోసం ఆడిన వారిని, జాతీయ క్రీడల్లో రాష్ట్రం కోసం ఆడిన వారిని, అలాగే జట్ల తరపున ఆడిన వారికి కూడా ఫిజికల్ టెస్టులో సడలింపు, బోనస్ మార్కులు ప్రస్తుతం ఉన్న విధానం బట్టి ఇవ్వడం జరుగుతుంది.

**? రాత పరీక్ష ఉంటుందా..?**

☛ రాత పరీక్ష కచ్చితంగా ఉంటుంది. 50 మార్కులకు ఇస్తాం. ఓఎంఆర్ షీటు ద్వారానే సమాధానం ఇవ్వాలి. ఆంగ్లం మాధ్యమానికి కూడా వేరే సమాధాన పత్రం ఉండదు.

**? పచ్చబొట్టు, శరీరం నందు బొమ్మలు ఉంటే అనుమతిస్తారా..?**

☛ పచ్చబొట్లు బయటకు కనిపించే వారిని ఆర్మీలోకి అనుమతించరు. దేవుని బొమ్మలు, చిన్న చిన్న పచ్చబొట్లు కలవారిని పరిశీలించి వారిని అనుమతిస్తాం. అభ్యర్థులు ముందుగానే దీనికి సంబంధించి ఒక ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.

**?: ఏ జిల్లావారు ఎప్పుడు రావాల్సి ఉంటుంది...**
**? ఎన్ని గంటలకు మైదానంలో ఉండాలి..?**

☛ గతంలో జిల్లాల వారీగా పిలిచే వాళ్లం. ఇప్పుడు ట్రేడ్ల వారీగా పిలుస్తున్నాం. హాల్ టిక్కెట్ ఉన్న వారి మాత్రమే వస్తారు కాబట్టి అతడు ముందు రోజు రాత్రి 12.30గంటలకు మైదానం వద్ద ఉండాలి. హాల్ టిక్కెట్ పట్టుకొని వచ్చిన అభ్యర్థి కచ్చితంగా ధ్రువీకరణ పత్రాలు పట్టుకొని రావాల్సి ఉంటుంది. మైదానంలో ప్రాథమిక వైద్య పరీక్షలు సైతం నిర్వహిస్తాం.

**? ట్రేడ్లకు విద్యార్హతలు ఏమిటి..?**

☛ ఇంటర్మీడియేట్ స్థాయి వృత్తి విద్యా కోర్సులు చేసిన అభ్యర్థులను సోల్జర్ టెక్నికల్, సోల్జర్-సోల్జర్ స్టోర్ కీపర్ టెక్నికల్ ట్రేడులకు అనుమతించం. అట్టి అభ్యర్థులను సోల్జర్ జనరల్ డ్యూటీ, ట్రేడ్స్‌మేన్‌లలో మాత్రమే అనుమతిస్తారు.

**? ఇతర నిబంధనలు ఏమైనా ఉన్నాయా..?**

☛ ర్యాలీ సమయంలో వైద్య పరీక్షల్లో అర్హత కలిగిన అభ్యర్థులను మాత్రమే తీసుకుంటాం. 21 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. అవివాహిత అభ్యర్థులను మాత్రమే ఇండియన్ ఆర్మీలో చేర్చుకోవడం జరుగుతుంది. 18 సంవత్సరాల లోపు వాళ్లు సంరక్షణ దారుడు లేదా తల్లిదండ్రుల నుంచి అనుమతి పత్రం తీసుకురావాలి.

**? అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుందా..?**

☛ దేశం కోసం సేవ చేసేందుకు వస్తున్న యువత నుంచి డబ్బులు తీసుకోవడం పద్ధతి కాదు. ఆర్మీలో ఉద్యోగుల ఎంపిక ఉచితంగానే జరుగుతుంది. మధ్యవర్తులను, దళారులను నమ్మి యువత మోసపోవద్దు. అలాంటి వారితో మాట్లాడటం వల్ల సమయం వృథా తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదన్న విషయం యువత తెలుసుకోవాలి. మిలటరీ పద్ధతులు ఒక స్వచ్ఛంద సేవాలాంటిదిగా భావించాలి.

**? ఏ ఏ ట్రేడ్లుకు ఎంపికలుంటాయి..? ఎంత మందిని ఆర్మీలోకి తీసుకుంటారు..?**

☛ సుమారు 500 మందిని ఎంపిక చేస్తాం. సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ ట్రేడ్‌మేన్, సోల్జర్ క్లర్క్-స్టోర్ కీపర్ వంటి విభాగాలకు ఎంపికలు ఉంటాయి.

**? తప్పుడు సమాచారం ఇస్తే శిక్ష అంటే ఏమిటి..?**

☛ బయోమెట్రిక్, చేతి రాతను పరిశోధించడం ద్వారా మోసం చేయాలనుకున్న అభ్యర్థులను గుర్తించి వారిని పట్టుకొని అప్పగిస్తాం. అంతే కాదు నకిలీవని, తప్పుడువని తేలినా చర్యలు తీవ్రంగా ఉంటాయి. శరీర దృఢత్వం కోసం డ్రగ్స్ వినియోగించడం నేరంగా పరిగణిస్తాం. దీని కోసం పరీక్షలు చేయడం జరుగుతుంది. ఇందులో రుజువైతే తీవ్రమైన చర్యలకు బాధ్యులవుతారు.

**? నిరుద్యోగ యువత కోసం మీరిచ్చే సలహా..?**

☛ మీ శ్రమను మీరు నమ్మండి. మధ్యవర్తులను నమ్మొద్దు. ప్రతిభ ఉంటే కచ్చితంగా విజేతలు మీరే అవుతారు. నిజాయతీ, నిక్కచ్చితనం ఆర్మీలో చేసేందుకు ప్రధాన అర్హతలు చూడటం జరుగుతుంది. అభ్యర్థులు మోసపోకూడదు. అధికారులను మోసగించేందుకు ప్రయత్నం చేయకూడదు. అలా చేస్తే ఆర్మీ సిస్టమ్ ప్రకారం చర్యలు తీసుకుంటాం.

**? అభ్యర్థి, ఎత్తు బరువు ఛాతి, వయసు, విద్యార్హతలు ఏమిటి..? ట్రేడ్లు వారీగా..**

☛ అభ్యర్థులు కచ్చితంగా ఈ అర్హతలు పాటించాల్సి ఉంది.

- **సోల్జర్ టెక్నికల్:** అభ్యర్థులు ఇంటర్మీడియేట్ చదివి ఉండాలి. సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, ఆంగ్లంలో 50శాతం ఉత్తీర్ణత, 40శాతం ప్రతి సబ్జెక్టులో ఉండాలి. ఎత్తు 165 సెంటీమీటర్లు, 50 కేజీల బరువు, 77 సెంటీమీటర్లు ఊపిరి పీల్చిన తర్వాత 5 సెంటీమీటర్లు ఎక్కువ ఉండాలి. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండాలి
- **సోల్జర్ టెక్నికల్(ఎవియేషన్ , ఎమినేషన్ ఎగ్జామినర్) :** ఎత్తు, బరువు, ఛాతి, విద్య అర్హతలు పై ట్రేడ్‌కు ఉన్నవి సరిపోతాయి. ఒక వేళ విద్యార్హతల పరంగా పై అర్హతలు లేకుంటే మూడు సంవత్సరాల డిప్లొమో ఇంజినీరింగులో ఎఐసీటీఇ చేత గుర్తింపు పొందిన విద్యా సంస్థ నుంచి పొందిన వారికి, పదో తరగతిలో 50శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలి. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండాలి
- **సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్:** ఎత్తు, బరువు, ఛాతి పై ట్రేడ్‌వి సరిపోతాయి. విద్యార్హతల పరంగా ఇంటర్మీడియేట్‌తో ఉత్తీర్ణతతో పాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, ఆంగ్లం 40శాతం మార్కులు ప్రతి సబ్జెక్టులో, 50శాతం బీఎస్సీ, కెమస్ట్రీ, బోటనీ, బయాలజీ, బయో సైన్సు, ఆంగ్ల సాధారణ ఉత్తీర్ణత ఉండాలి. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండాలి
- **సోల్జర్ జనరల్ డ్యూటీలో:** 166 సెంటీమీటర్ల ఎత్తు ఉంటూ బరువు, ఛాతి పై ట్రైడ్లు సరిపోతుంది. విద్యార్హత చూస్తే పదో తరగతిలో 33శాతం మార్కులు ఉత్తీర్ణత లేక డి గ్రేడ్‌లో ప్రతి సబ్జెక్టులో 45శాతం మార్కులు లేక సీ-గ్రేడ్‌లో 4.75 పాయింట్లు మార్కులు ఉంటే సరిపోతుంది. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 21 సంవత్సరాల లోపు ఉండాలి
- **సోల్జర్ ట్రేడ్స్‌మేన్ :** ఎత్తు 66 సెంటీమీటర్లు ఉంటూ బరువు 48 కేజీలు, చాతి 76 సెంటీమీటర్లు ఊపిరిపిల్చిన తర్వాత 5 సెంటీమీటర్లు ఎక్కువ ఉండాలి. విద్యార్హతలు హౌస్ కీపర్, మెస్ కీపర్, సైస్ పోస్టులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. చెఫ్, డ్రస్సర్, పెయింటర్, ఆర్టిసన్, స్టీవర్డు, సపోర్టు స్టాఫ్, టైలర్, వాషర్‌మెన్ పోస్టులకు పదో తరగతి లేదా ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండాలి
- **సోల్జర్ క్కర్లు, స్టోర్ కీపర్ టెక్నికల్:** 162 సెంటీమీటర్లు ఎత్తు, 50 కేజీల బరువు, 77 సెంటీమీటర్లు ఊపిరి పీల్చిన తరవాత 5 సెంటీమీటర్లు ఎక్కువ ఉండాలి. అభ్యర్థులు ఇంటర్‌తో పాటు ఆర్ట్స్ లేక సైన్సు లేక కామర్స్‌లలో 50శాతం మార్కులు ప్రతి సబ్జెక్టులో కలిగి ఉండాలి. అదేవిధంగా 50శాతం లేదా 40శాతం మార్కులతో ఆంగ్లం, గణితం, అక్కౌంట్స్ చదివి ఉండాలి. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండాలి

## కడుపులోనే కన్నబిడ్డ.. ఆసుపత్రిలో తల్లి..

### గంటల వ్యవధిలోనే మృతి చెందిన మాతాశిశువు

**సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** మహిళ గర్భం దాల్చిన సమయం నుంచి ప్రసవించే వరకు ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. అయినా మాతాశిశు మరణాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో ప్రాణాలు గాలిలో దీపాలుగా మారుతున్నాయి. కారణాలు ఏమైనా సాలూరు మండలంలో గంట వ్యవధిలోనే తల్లీబిడ్డ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తోణాం పంచాయతీ దిగువమెండంగి గ్రామానికి చెందిన తాడంగి తులసి(25) ఎనిమిది నెలల గర్భిణి. ఆదివారం తెల్లవారు జామున నొప్పులు రావడంతో అప్పటికప్పుడు మహిళలు, ఆశా కార్యకర్త వరలక్ష్మి సేవలందించారు. 4 గంటల సమయంలో మృత శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవానికి సెప్టెంబరు 27 వరకు సమయం ఉందని స్థానికులు తెలిపారు. తులసికి తీవ్ర రక్తస్రావం కావడంతో 108కు సమాచారం ఇచ్చారు. సాలూరు సామాజిక ఆసుపత్రికి ఉదయం 7.30 గంటలకు తీసుకొచ్చారు. ప్రసవ సమయంలో రక్తస్రావం జరగడంతో బలహీనపడింది. 9.05 గంటలకు చికిత్సపొందుతూ మృతి చెందింది. రక్తం లేకపోవడంతోనే తులసి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

**చికెన్ ధరలు**

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్డ్: 154; స్కిన్‌లెస్: 164; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 94; డ్రెస్డ్: 136; స్కిన్‌లెస్: 160.

## చంద్రన్న బీమా సాయం అందజేత

**పాటూరు(వేపాడ), న్యూస్‌టుడే:** మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన తానాన రామకృష్ణ(46) కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ.5000 నగదును బీమామిత్ర లక్ష్మి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రన్న బీమా సభ్యుడైన రామకృష్ణ మరణించినట్లు అందిన సమాచారం మేరకు దహన సంస్కారాల కోసం ఈ సొమ్మును చెల్లించినట్లు చెప్పారు. గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు ముమ్మన సావిత్రి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట

## 104 వైద్య సమాచారం

**శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలో సోమవారం 104 వైద్యసేవలు లభిస్తాయి. కొట్టాం, జామి, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల పెదఖండేపల్లి, రాజీపేట, పావాడ, జాగరం, అప్పన్నదొరవలస, కొత్తూరు గ్రామాలలో వైద్యసిబ్బంది సేవలందిస్తారు.

పశుగ్రాస క్షేత్రం

# 'వెలుగు'తో 'సాగు'తాం



- పశుగ్రాసాల పెంపునకు ముందుకు
- నియోజకవర్గంలో 222 ఎకరాల్లో సాగు
- భూమి ఇచ్చేవారికి, తీసుకున్నవారికి, పాడిరైతులకు ప్రయోజనం

**రైతు సంక్షేమమే ధ్యేయంగా నూతన పశుగ్రాస విధానం 2015 జులైలో ప్రభుత్వం అమలులోకి తెస్తూ 'ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు పథకం' ప్రవేశపెట్టింది. ప్రారంభంలో ఈ పథకం బాలారిష్టాలను ఎదుర్కొంది. పశుసంవర్ధకశాఖ లక్ష్యాలు నిర్దేశించుకుని కథన రంగంలోకి దిగినా రైతులు ముందుకు రాక తలలు పట్టుకున్నారు. ఈ పరిస్థితుల్లో సెర్ప్ సీఈవో ఆదేశాల మేరకు 'వెలుగు' సభ్యులతో పశుగ్రాసాల పెంపకానికి శ్రీకారం చుట్టడంతో పశుగ్రాసాల పెంపకానికి మార్గం సుగుమమైంది.**

**– కొత్తవలస, న్యూస్‌టుడే**

ప్రతి గ్రామంలోనూ పాడిరైతులు తమకు కావాల్సిన పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేసుకుని అవసరమైన పాడిరైతులకు ముఖ్యంగా భూమిలేని వారికి అందజేయడం, మిగులు గడ్డిని పాతరగడ్డిగా మార్చి నిలువచేసి వర్షాభావ పరిస్థితులు, మార్చి నుంచి మే నెల వరకు వాడుకోవడానికి సంవత్సరం అంతా పచ్చిగడ్డిని అందుబాటులో ఉంచడం 'ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు పథకం' లక్ష్యాలు. మొదట్లో దీని అమలు బాధ్యతను ప్రభుత్వం పశుసంవర్ధక శాఖకు అప్పగించింది. ప్రతి పంచాయతీలో కనీసం అయిదు ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసాలు పెంచాలని నిర్దేశించింది. వీరు ఎంత ప్రయత్నించినా సాగుకి రైతులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. దీంతో సెర్ప్ సీఈవో కల్పించుకుని వెలుగు సంఘాల ద్వారా పశుగ్రాసాల పెంపకం చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో వెలుగు నిర్వాహకులు రంగంలోకి దిగారు. డ్వాక్రా మహిళలను ఒప్పించి నీటి వసతులున్న భూములను గుత్తకు తీసుకునే కార్యక్రమం చేపట్టారు. ఈ కృషి ఫలితంగా నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో ఇంతవరకు 222 ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసాలు పెంపకానికి ఎంపికలు పూర్తిచేసి ఒప్పందాలు చేసుకున్నారు. ఇంత పెద్ద మొత్తం విస్తీర్ణంలో పశుగ్రాసాలు సాగు ఇదే తొలిసారి.

### ముందుగా బయానాలు

పశుగ్రాసాల పెంచడానికి స్వయం సహాయ సంఘాలను సమాయత్తం చేయడమే కాకుండా 'ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు' ఏర్పాటుకు పశుసంవర్ధక శాఖకు నిధుల రాకలో ఆలస్యం అవుతున్నందున ఎస్‌హెచ్‌జీల నుంచి నిధులు ముందుగా బయానాలు చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని పశుసంవర్ధక శాఖకు నిధులు విడుదల అయ్యాక సంబంధిత సంఘం బ్యాంకు ఖాతాకు జమచేస్తారు. పశుగ్రాసం పెంచడానికి సొంతంగా భూమి లేకపోయినా కౌలుకు ఇచ్చే వారినుంచి గుత్తకు తీసుకుని పెంచేవిధంగా ఏర్పాటు చేశారు. ఏడాదికి గుత్తకు నిర్ణయించిన విలువలో సగం మొత్తాన్ని బయానా కింద చెల్లిస్తున్నారు. ఈ విధంగా చెల్లింపుతో పశుగ్రాసాలు పెంపకం జోరందుకుంది. పశుసంవర్ధకశాఖ, వెలుగు సంయుక్తంగా 'ఊరూర పశుగ్రాస క్షేత్రాలు' ఏర్పాటును ముందుకు తీసుకువెళ్తున్నాయి.

### ఉపాధిహామీ నిధులు

సొంతంగా భూమి ఉండి, నీటివసతి ఉన్నా లేదంటే గుత్తకు వీటిని తీసుకున్నా మండలాలు వారీగా నిర్దేశించిన అద్దెను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇదికాక పశుగ్రాసాలు సాగుకి అయ్యే ఖర్చును ఉపాధిహామీ నిధుల నుంచి చెల్లించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ బాధ్యతను పూర్తిగా పశుసంవర్ధశాఖ చూస్తోంది. బహువార్షిక పశుగ్రాసం సాగుకి ఏడాదికి రూ.33,252 ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని ఉపాధిహామీ పథకం నుంచి పూర్తి రాయితీగా పెంపకందారుకి చెల్లిస్తారు. ఎకరా నుంచి కోతకి ఒక్కంటికి 15 మెట్రిక్ టన్నులు పశుగ్రాసం వస్తుందని అంచనా వేశారు. ఈ విధంగా ఆరుకోతల్లో 90 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని లెక్కించారు. ఒక్కో మెట్రిక్ టన్ను పశుగ్రాసం అమ్మకం ధరను ప్రభుత్వం రూ.వెయ్యిగా నిర్ణయించింది. ఈ విధంగా చూస్తే 90 మెట్రిక్ టన్నులకు రూ.90 వేలు వస్తుంది. కోసిన గడ్డిని రవాణా చేసి చాఫింగ్ చేసి రైతులకు అందించడానికి కిలోకి 50 పైసలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ లెక్కన 90 మెట్రిక్ టన్నులకి రూ.45 వేలు ఖర్చు అవుతుంది. ఈ ప్రకారం ఒక ఏడాదిలో ఎకరా నుంచి పశుగ్రాసం సాగుచేసే రైతుకు రూ.45 వేలు ఆదాయం వస్తుందని నిర్ణయించారు.

### గుత్తకు తీసుకున్నాను



అర్ధానపాలెం వద్ద మూడున్నర ఎకరాలు భూమిలో బహువార్షిక పశుగ్రాసాలు పెంచడానికి గుత్తకు తీసుకున్నాను. కనుపులు తెచ్చి నాటాను. పెంచిన గడ్డిని 15 మంది పాడి రైతులకి విక్రయించడానికి, వారు కొనుక్కోడానికి వీలుగా వెలుగు, పశుసంవర్ధకశాఖ వారు ఒప్పందాలు చేయించారు. ఈ విధానం బాగానే ఉంది.

**– ఎం.గోపాలకృష్ణంరాజు, కొత్తవలస**



" ఊరూర పశుగ్రాస క్షేత్రాల కార్యక్రమం అమలు వల్ల పశుగ్రాసం కరవు ఉండదు. తక్కువ ఖర్చుతో అధిక పాల ఉత్పత్తి సాధ్యం అవుతుంది. అవసరానికి మించి సాగు చేసిన పచ్చిగడ్డిని ఎండుమేతగా, సైలేజీగా మార్చుకోవచ్చు. సైలేజీ తయారీకి అవసరమైన యంత్రాలను రాయితీపై ప్రభుత్వం అందిస్తుంది. కిలో పచ్చిగడ్డి రూపాయికే పాడి రైతుకు లభిస్తుంది. భూమిని గుత్తకు ఇచ్చినవారికి, గుత్తకు తీసుకుని పశుగ్రాసాలు పెంచేవారికి, పాడిరైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం సిద్ధిస్తుంది. "

**– డాక్టరు కోరాడ గాయత్రి, దెందేరు పశువైద్య అధికారి**

#### కొత్తవలస

ఈ మండలంలో ఇంతవరకు 35 ఎకరాలు విస్తీర్ణంలో పశుగ్రాసాలు పెంచడానికి ఎంపిక చేశారు. ఇందులో 26.5 ఎకరాల్లో పశుగ్రాసం పెంపకం మొదలు పెట్టారు. ఈ మండలంలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున ఎకరాకు గుత్త ధరను రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంట్లో సగం మొత్తాన్ని గుత్తదారునికి వెలుగు ఎస్‌హెచ్‌జీ నుంచి బయానాగా చెల్లిస్తున్నారు.

#### లక్కవరపుకోట

ఈ మండలంలో 50 ఎకరాల్లో పశుగ్రాసాలు పెంచడానికి ఎంపిక చేశారు.. ఇంతవరకు ఎనిమిది ఎకరాల్లో గడ్డి కనుపులు నాటారు. 42 ఎకరాలకు గుత్తదారులు, పెంపకందారులతో ఒప్పందం చేయించారు. ఈ మండలంలో గుత్త ధరను ఎకరాకు రూ.18 వేలుగా నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా సగం మొత్తాన్ని బయానాగా వెలుగు సంఘాల నుంచి చెల్లిస్తున్నారు.

#### వేపాడ

ఈ మండలంలో 36 ఎకరాల్లో పెంచడానికి ఇంతవరకు ఎంపిక చేశారు. ఈ మండలంలో పశుగ్రాస క్షేత్రాలకు భూములు గుత్తకు ఇస్తే ఎకరాకు రూ.22 వేలు ఏడాదికి చెల్లిస్తున్నారు. గుత్తదారులు, పెంపకందారులకు మధ్య ఈ మేరకు ఒప్పందం చేయించి బయానాలు చెల్లించారు.

#### ఎస్.కోట

ఈ మండలంలో ఇంతవరకు 49 ఎకరాలు పశుగ్రాసాలు పెంచడానికి గుర్తించారు. 11 ఎకరాలకు ఒప్పందం చేసుకుని పశుగ్రాసం పెంచడం మొదలు పెట్టారు. ఇక్కడ ఎకరాకి గుత్తకింద రూ.20 వేలు చెల్లిస్తున్నారు.

#### జామి

ఇక్కడ అత్యధికంగా 52.12 ఎకరాల విస్తీర్ణంలో సాగుకి ఒప్పందం చేసుకున్నారు. ఇంతవరకు 17 ఎకరాల్లో సాగు మొదలైంది. ఈ మండలంలో ఎకరా గుత్త ధరను రూ.20 వేలుగా నిర్ణయించారు.

## జామిలో భారీ వర్షం

**జామి, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన జామిలో ఆదివారం సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు భారీవర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జామి విద్యుత్తు ఉపకేంద్రం పూర్తిగా శిథిలావస్థలో కారిపోతుండగా సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించారు. అల్లువీధిలో పాఠశాల, తహసీల్దారు కార్యాలయం పూర్తిగా వర్షం నీరు చేరడంతో చెరువులా తయారయ్యాయి. జామి చెంబూలవారి వీధి, జంగాలవారి కళ్లాలు తదితర వీధుల్లో నీరు చేరింది.

### ఎస్.కోటలో

**శృంగవరపుకోట, న్యూస్‌టుడే:** ఎస్.కోట పట్టణంలో ఆదివారం సాయంత్రం భారీవర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల నుంచి కురుస్తూనే ఉంది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రాత్రి 7 గంటల వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పిడుగులు కూడా భారీగానే పడ్డాయి. పలుసార్లు విద్యుత్తు సరఫరా రావడం, పోవడం జరిగింది. సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది ప్రయత్నాలు ప్రారంభించారు.

## ఇంటికి చేరిన అదృశ్యమైన విద్యార్థి



చక్రధర్

**శృంగవరపుకోట, న్యూస్‌టుడే:** శృంగవరపుకోట పట్టణంలో శనివారం మధ్యాహ్నం నుంచి అదృశ్యమైన శ్రీనివాసాకాలనీకి చెందిన 12 ఏళ్ల బాలుడు శంబారు చక్రధర్ ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎట్టకేలకు ఇంటికి చేరుకున్నాడు. స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఈ బాలుడు శనివారం ఉదయం పాఠశాలకు వచ్చి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఇంటికి బయలుదేరాడు. ఆ తరువాత నుంచి కనపడ లేదు. చక్రధర్ తండ్రి సత్యనారాయణ కురపాంలో అటవీశాఖ బీటు అధికారిగా పని చేస్తున్నారు. కుమారుడు అదృశ్యంపై పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ. నరేష్ కేసు నమోదు చేశారు. విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారరు. ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సు పక్కన వినాయక నవరాత్రి ఉత్సవ మండపం సమీపంలో కనపడ్డాడు. విశాఖ జిల్లా ఆనందపురం సమీపంలో గుడిలోవ ప్రాంతంలో తిరుగుతుంటే చూసి తీసుకువచ్చినట్టు చక్రధర్‌ను తీసుకువచ్చిన వ్యక్తులు చెప్పినట్టు స్థానికులు చెబుతున్నారు. బాలుడు ఇంటికి చేరినా ఎక్కడికి ఎవరు తీసుకువెళ్లారన్నది పెద్ద మిస్టరీగా మారింది. ఇవన్నీ పోలీసుల విచారణలో తేలే అవకాశం ఉంది. ఈ సంఘటనతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలన్నీ అప్రమత్తం అయ్యాయి. ఇప్పటికే పాఠశాలల వద్ద సీసీ కెమేరాలు పెట్టామని, ఇకపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వ్యాఖ్యానిస్తున్నాయి. మొత్తానికి బాలుడు దొరకడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పిడుగు ధాటికి స్పృహ కోల్పోయిన బాలింత

**లింగంపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే:** మండలంలోని లింగంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో పిడుగుపాటుకు బాలింత లెక్కల రామలక్ష్మి సొమ్మసిల్లి పడిపోయింది. కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన లక్కవరపుకోట పీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ఇందుకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. సాయంత్రం 6 గంటల సమయంలో రామలక్ష్మి ఇంటికి సమీపంలో పిడుగు పడింది. ఆ ధాటికి ఇంటిగోడలు బీటలు వారాయి. విద్యుత్తు మీటర్లు కాలిపోయాయి. ఈ హఠాత్పరిణామానికి ఇంటిలో 8 నెలల పాపతో ఉన్న బాలింత రామలక్ష్మి స్పృహ కోల్పోయింది. ప్రస్తుతం ఆమెను చికిత్స అనంతరం ఇంటికి తీసుకువెళ్లారు. చిన్నారికి మాత్రం ఎటువంటి ప్రమాదం వాటిల్లలేదని కుటుంబీకులు చెప్పారు.

## మద్యం దుకాణం వద్దంటూ ధర్నా

**కంటకాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే:** కంటకాపల్లిలో మద్యం లైసెన్స్ దుకాణం రెండోది ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ ఆదివారం మహిళలు పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఇప్పటికే ఆరు సంవత్సరాల నుంచి లైసెన్స్ దుకాణం నిర్వహిస్తున్నారని ఇప్పుడు మరోటి ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తలెత్తుత్తాయని, కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వార్డు సభ్యులు వరప్రసాద్, బోదల గంగునాయుడు ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేశారు. గ్రామంలో ఎక్కువ మంది కూలి పనులు చేసుకుని కుటుంబాలను పోషిస్తున్నారని మద్యానికి అలవాటు పడడం వల్ల ఇప్పటికే కుటుంబాలను సరిగా పోషించలేకపోతున్నారని వాపోయారు. రెండో దుకాణం ఏర్పాటు చేస్తే వీరితో పాటు మరింతమంది మద్యానికి బానిసై కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతాయని, రెండో దుకాణం ఏర్పాటుకి అనుమతి మంజూరు చేయవద్దని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించారు. ఈ సమస్యపై సోమవారం విజయనగరం వెళ్లి కలెక్టరుకి, ఆబ్కారీశాఖ అధికారులకు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు.

## సినిమాలు

**ఎస్.కోటలో:** శ్రీనివాస: వివేకం, వెంకటేశ్వర: జయ జానకి నాయక **కొత్తవలస:** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, రాజా సినీమాక్స్(ఏసీ డీటీఎస్): వివేకం

# శృంగవరపుకోట



# ఆకట్టుకుంటున్న వినాయకులు



వానర సైన్యంతో కలిసి సముద్రంపై వారధి నిర్మిస్తున్న ప్రతిమ



శేషు



బాహుబలి రూపంలో



రైతు రూపంలో

**కొత్తవలస, న్యూస్‌టుడే:** కొత్తవలసకి చెందిన శ్రీకాకుళపు శేషు వినూత్న తరహాలో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ఐటీఐ పూర్తిచేసిన ఇతనికి కులవృత్తిలో భాగంగా మట్టి విగ్రహాలు వినూత్న రీతిలో తయారు చేయడం అలవాటు. గత మూడు సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు తయారు చేశాడు. మొత్తం విగ్రహాలను మట్టితోనే రూపొందించాడు. ఇతడి ఆలోచన విధానాన్ని అంతా అభినందిస్తున్నారు.

## వర్షమొస్తే అడుగు పెట్టలేం

ఈ చిత్రం చూడండి.. కురుస్తున్న వర్షాల కారణంగా లక్కవరపుకోట ఎస్సీ వసతిగృహం ఇలా నీటితో నిండిపోయింది. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. వ్యాధులు ప్రబలకముందే అధికారులు చర్యలు తీసుకుంటే మేలని పలువురు అంటున్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

– లక్కవరపుకోట, న్యూస్‌టుడే



వర్షం నీటితో నిండిన ఎల్.కోట ఎస్సీ వసతిగృహం



ఒకే గదిలో మూడు తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## ఒక గది.. మూడు తరగతులు

**మార్లాపల్లి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే:** ఇది లక్కవరపుకోట మండలం మార్లాపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని పరిస్థితి. ఐదు తరగతులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు ఉన్నారు. డిజిటల్ తరగతులు నిర్వహించుకోవడానికి పరికరాలు అమర్చారు. ఉపాధ్యాయుల పనితీరు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ సదుపాయాలు మాత్రం శూన్యం. ఉన్న రెండు భవనాలు వర్షాలకు కారుతున్నాయి. గదులు చాలకపోవడంతో ఒక భవనంలో మూడు తరగతులు నిర్వహిస్తున్నారు. మరో గదిలో రెండు తరగతులు నిర్వహిస్తున్నారు. అదనపు భవనం మంజూరై నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభించలేదు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించమని గ్రామస్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## వర్షాలకు కూలిన పైకప్పు

**ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని ధర్మవరం ఎస్సీకాలనీలో లోతేటి ప్రియ నివాసం ఉంటున్న ఇల్లు వర్షాలకు బాగా నానిపోయి ఆదివారం అకస్మాత్తుగా కూలిపోయింది. ఉన్న ఇల్లు కాస్తా కూలిపోవడంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియని పరిస్థితి. సర్పంచి గొర్లె దేముడు, న్యాయవాది బోని శేఖర్, మాల మహానాడు మండల కన్వీనరు డోల కేశవ, ఎల్.అశోక్, రమ తదితరులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే లలితకుమారి బాధితురాలికి ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించాలని కోరారు.



కూలిపోయిన ఇంటి పైకప్పు చూపిస్తున్న బాధితురాలు

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**జామి, న్యూస్‌టుడే:** జిల్లాలో పిడుగుపాటుకు మృతిచెందిన ఏడుగురు రైతు కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని రైతు సంఘం అధ్యక్షుడు బి.రాంబాబు డిమాండు చేశారు. శనివారం పిడుగుపాటుకు మృతి చెందిన బాదిరెడ్డి సన్యాసినాయుడు కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు ఆలస్యంగా కురవడంతో రైతులు ఆత్రుతగా పొలం పనులు చేసుకుంటున్నారని ఈ పరిస్థితిలో పిడుగుపాటుకు గురవుతున్నట్లు వాపోయారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు గాడి అప్పారావు ఉన్నారు.



కలగాడలో బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న రాంబాబు

## ఆర్టీసీ పార్శిల్ సర్వీసు ప్రారంభం



పార్శిల్ కేంద్రాన్ని ప్రారంభించి గోడపత్రిక విడుదల చేస్తున్న డిపో మేనేజరు మల్లికార్జునరాజు, యూనియన్ నాయకులు

**శృంగవరపుకోట, న్యూస్‌టుడే:** శృంగవరపుకోట ఆర్టీసీ కాంప్లెక్సులో పార్శిల్ సర్వీసు కేంద్రాన్ని డిపో మేనేజరు మల్లికార్జునరాజు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఇంతవరకు ఆర్టీసీలో ఎ.ఎన్.ఎల్. పార్శిల్ సర్వీసు ఉండేది. దీని గడువు ముగిసిపోవడంతో ఆర్టీసీ సంస్థ పార్శిల్ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజరు మాట్లాడుతూ ఈ సర్వీసును వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా 24 గంటల్లోగా సరకు రవాణా జరుగుతుందన్నారు. ఇతర రాష్ట్రాలకు కూడా రవాణా చేస్తామన్నారు. ఉచిత బీమా సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆర్.నాయుడు, కోటేశ్వర్రావు, టి.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువ శిక్షణ తరగతులు



యువ శిక్షణ తరగతుల్లో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు మునిస్వామి

**శృంగవరపుకోట, న్యూస్‌టుడే:** శృంగవరపుకోట పట్టణంలోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో విశాఖపట్నం వివేకానంద యువ మహా మండలి ఆధ్వర్యంలో 4వ ఒకరోజు యువ శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కరస్పాండెంటు సి.హెచ్.ఆర్.కె.ప్రసాద్ చేతుల మీదుగా మండలి పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రార్థనా గీతం, స్వదేశీగీతం ఆలపించారు. ఆవరణలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాల వేశారు. మండలి సభ్యులు వెంకట్రావు ప్రారంభోపన్యాసం చేశారు. అధ్యక్షులు మునిస్వామి మానసిక ఏకాగ్రత గురించి వివరించారు. వెంకటరత్నం మానసిక ఏకాగ్రత ఎలా వస్తుందో చెప్పి విద్యార్థులతో చేయించారు. శీల నిర్మాణం గురించి మునిస్వామి, మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ వివరించారు. కమెండో రామకృష్ణ నాయకత్వ లక్షణాలు వివరించారు. సభ్యులు అప్పలరాజు, వెంకట్రావులు మహామండలి ఉద్దేశాలు, కార్యకలాపాల గురించి వివరించారు. వర్మ, ఎన్.సంతోష్‌లు స్వామి వివేకానంద జీవిత సందేశం, దేశం కోసం పడిన తపన గురించి వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. చంద్రశేఖర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**శృంగవరపుకోట, గ్రామీణం, న్యూస్‌టుడే:** రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు ఎం.అరుణకుమారి సూచించారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తరచూ పిడుగులు పడుతున్నాయన్నారు. లక్కవరపుకోట, జామి, ఎస్.కోట మండలాల్లో ఆరుగురు దుర్మరణం చెందారన్నారు. పిడుగులు పడుతున్న సమాచారం రైతులకు తెలియజేసేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోందన్నారు. వర్షాలు పడుతున్నప్పుడు, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు, జోరుగా గాలి వీస్తున్నప్పుడు పిడుగులు పడే అవకాశం ఉండొచ్చని గ్రహించి అప్రమత్తం కావాలన్నారు. ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లిదండ్రులను పెద్దగా వర్షం పడుతున్న సమయంలో ఇంటివద్దనే ఉండేలా చూడాలని సూచించారు. వీఆర్వోలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తుండాలని ఆదేశించినట్లు తెలిపారు.

## మొక్కలు పెంచుదాం

**చినగుడిపాల(వేపాడ), న్యూస్‌టుడే:** భవిష్యత్తు తరాలకు ఫలాలను అందించేందుకు మొక్కలు నాటుదామని వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ ఆదివారం పేర్కొన్నారు. మండలంలోని సోంపురం-ఆనందపురం రోడ్డు నుంచి చినగుడిపాల వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు గోతులు తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా సుమారు 400 మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. వీటి సంరక్షణకు నలుగురు డ్వాక్రా మహిళలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్ల వరకు సంరక్షణకు అయ్యే ఖర్చును ఉపాధిహామీ పథకంలో వీరికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వెలుగు సభ్యులు, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపెద్ద జగ్గునాయుడు, వెలుగు సీసీ బి.ఎ.నాయుడు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీకి ఎంపిక

**మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే:** మంగళపాలెం సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 9.8 జీపీఏ సాధించిన సీహెచ్ సాయిచరణ్‌కి శ్రీకాకుళంలోని ట్రిపుల్ ఐటీలో అవకాశం లభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ విమల, కరస్పాండెంట్ సిస్టర్ కేథరిన్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



సాయిచరణ్

# CLASSIFIEDS

## EDUCATION

### COACHING CENTRES

Free Demo Classes for IBPS Phase-VII (PO's & Clerks) and all Competative Exams on 27th, 28th, 29th at 10 AM- 1 PM. Mr. Rao's Academy, G.A. Road, VZM. 7075138960, 9441871063.

RRB IBPS- new Batch will start on Monday (28/8/17) Time: 9 to 12 noon. Surya Academy, VZM. 9949003295, 8309963619.

## REAL ESTATE

### PLOT FOR SALE

**గుర్ల మండలంలో** DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ఇళ్ళ స్థలాలు అమ్మకమునకు కలవు. వాయిదాల పద్ధతి కలదు. డైరెక్ట్ ఓనర్ శ్రీవెంకటసాయి డెవలపర్స్. 9347734226, 9333469999.

## JOBS

Server Admins -2 Posts (Visakhapatnam) 2 years experience (MSCE and VM VARE Certified), Desktop Engineers- 5 Posts (Visakhapatnam/ Vizianagaram) Freshers/ experienced, Electricians/ CCTV Technicians: 2 Posts 1-Year experience, Monitors and Mobile Technicians: 2 Posts (VZM) 2 Years experience, Inverters and UPS: 2 Posts (VZM) 1- Year experience, Co-Ordinator-1 Post (VZM) Min 2 years experience Handling Service Division in Multiple areas. Contact 8332077777/ 7729994635, Email: careers@serviceat365.com

## BUSINESS SERVICES

### BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

**థర్మాకోల్ &** పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెll 20 వేలు పైగా ఆll, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కంll, వైజాగ్. ✆ 77940 62711.

**ప్లాస్టిక్ పరిశ్రమ:** మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సంll బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎంll ప్రైll, ✆ 90526 01493.

**ప్లాస్టిక్ పరిశ్రమ** - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సంll బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎంll ప్రైll, ✆ 95818 75105.

Puthra A&M Pvt Ltd కంపనీకి మీ ప్రాంతంలో ప్రాంఛైజీలు ఏర్పాటుకై Visit: www.mycashinon.com, Wanted సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ✆ 040-32507777/ 9394847777

**సత్యదేవ - ప్లాస్టిక్** వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆll, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సంll బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 01966.

## WANTED

**కొత్తగా ప్రవేశపెట్టిన** వాటర్ ప్యూరిఫైర్ ఎల్రిక్ లేప్- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

### FOR SALE

**విజయనగరం టౌన్‌లో** మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న Slimmers & Beauty పార్లర్ ప్రాంఛైజ్ అమ్మకానికి కలదు. Perfect Point. Cell No: 9490749914, 08922-220068.

## BUILDING & CONSTRUCTION

### SEPTIC TANK CLEANING

**శ్రీ శ్రీనివాస** సెప్టిక్లీన్ మీ సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ కొరకు అతి తక్కువ ధరలలో తక్కువ సమయంలో హైటెక్ లోడర్‌తో క్లీన్ చేయబడును. Ph: 9348255859, 9705112247.

## HEALTH CARE

### WEIGHT LOSS CENTERS

**5 వారాలలో** డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

## REAL ESTATE

### FLAT FOR SALE

2 BHK Luxury Apartments ready to occupy 3, 4, 5 floors Car Parking 4 Lifts, 2 Generators, 103 Intercom Phones, 34 CC TVS at Pradeep Nagar, VZM. 9493707594.

2 BHK E/F 1030 Sft లిఫ్ట్, జనరేటర్, 80 Ft. కార్ పార్కింగ్, ఉడా అప్రూవ్డ్, పేరిశాస్త్రి స్కూల్ దగ్గర, గుంటూరువారి వీధి, విజయనగరం. నో బ్రోకర్స్. ✆ 9490035575.

**VZMటౌన్ రామనారాయణ** టెంపుల్ కోరుకొండ దరి ఆదిత్యవర్ధన్ ఎన్‌క్లేవ్ in KVR ఎస్టేట్స్‌లో 2 B/R ప్లాట్స్ అమ్మకానికి కలవు. (Lift, Bank Loan). Cont: 8331927229, 9989555828.

### HOUSE FOR SALE

**VZM కొండకరకం** గ్రామంలో R.K. Valleyలో Plot No: 229 ఫర్నిచర్‌తో అమ్మకమునకు కలదు. Cont: 7660811794, 9550214427.

### LAND FOR SALE

**శ్రీకాకుళంనకు అతిసమీపంలో** శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సంll సెల్: 9490132341.

**VZMటౌన్‌కి** 16 KM దూరంలో నెల్లిమర్ల (మం) పారశాం గ్రామం దగ్గర ఎll 2.35 సెంట్లు భూమి తారురోడ్డు ఆనుకొని అమ్మకానికి కలదు. Cont: 9440106688.

### PLOT FOR SALE

Plots for Sale at K.L.Puram, Vizianagaram. Suitable for Houses. Contact for more details Cell: 9989207347, 9676707060.

## TO-LET

**విజయనగరం, కంటోన్మెంట్,** సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 6500/- Con: 9492520459.

### COMMERCIAL

**విజయనగరంలో పాల్‌నగర్** మెయిన్ రోడ్డు, బ్యాంకు, షాపు, ఈ సేవా, ఎనీ కమర్షియల్‌కు అద్దెకి ఇవ్వబడును. Cont: 8008136370.

## JOBS

Wanted Marketing Officer's Executives having Exp in Automobile & Spares Place @ VZM Dist. ✆ 86880 28261, 90595 36393.

PRO's & Receptionists (F) for a Rep. Multi Speciality Hospital Min. 2 Yrs. Exp. in Medical Field. 8179253818, 9515965454.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

**మీ జిల్లాలోని** మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూllవైజర్స్, కంll ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

**మన జిల్లాలోని** లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ఇన్‌ఛార్జిస్ ITI వారు కావలెను. జీతం 16 వేలు, O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సెల్: 9618961130.

HYD 5 Star Hotels లో ఫిలీంస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వll 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 8885200700

**ఫైనాన్స్ కంllలో** Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, 3 నెలలపాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్‌లో ట్రైనింగ్‌ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

**హైదరాబాద్‌లో ముసలివారికి,** మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు స్త్రీ/పులు కావలెను. భోజనం + వసతి + జీతం. ✆ 91216 39596, 90630 10428.

Airtel **ప్రీపెయిడ్** డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. గొట్లాం, అంబటివలస, బొండపల్లి, దేవిపల్లి, అయ్యన్నపేట. Cont: 9908011379, 9000043435.

**శ్రీ లలిత** హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్‌కి ఆయాలు, అటెండర్లు, నర్సులు కావలెను. (భోజనం+వసతి) విజయవాడ. ✆ 96032 49933/44.

**ప్రముఖ స్వీటుషాపు** విశాఖపట్నంలో పనిచేయుటకు సేల్స్ Man's హెల్పర్స్, అసిస్టెంట్ స్వీటు మాష్టర్లు & ఆఫీసుబాయ్స్, క్యాషియర్స్ కావలెను. (పురుషులు మాత్రమే) Ph : 7032521815,

**వైజాగ్‌సిటీలో** 18 సంll దాటిన SC, ST అబ్బాయిలకు అన్ని కేటగిరీలకు అమ్మాయిలకు కంప్యూటర్, టైపు, ఇంగ్లీషు నేర్పి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. నో ఫీజు. 7702855999.

**VZMలో కొత్తగా** ప్రారంభించబడిన సంస్థలో ఉద్యోగ అవకాశాలు కలవు. 32 మంది స్త్రీ/పు Age: 24 సంllలోపు (10th P/F) జీతం: 6000+ 18000 రూమ్ ఫ్రీ+ భోజనం సౌకర్యం కలదు. 7661049458.

**ఫీజులేదు మాకంపెనీలో** జాబ్ చేయుటకు 27 సంllలోపు స్త్రీ/పురుషులు కావలెను. సంపాదన 7500/- నుండి అర్హత 10th పాస్/ ఫెయిల్. రమేష్, VZM. 8499031711.

**10th, ఇంటర్,** డిగ్రీ అర్హత కలిగిన వారికి ఫైర్ & సేఫ్టీనందు డిప్లమో కోర్సులకు శిక్షణ ఇచ్చి & ప్లేస్‌మెంట్ కూడా కల్పించబడును. సంll 9912293344, 7386006676.

**వైజాగ్/ విజయవాడ/** గుంటూరు/ చిత్తూరు MNC కంllలో "మెయింటినెన్"లో పనిచేయుటకు BTEK/ డిప్లమో/ ITI (ఎలక్ట్రికల్)వారు 10 బాయ్స్ కావలెను. జీ: 10వేలు. పరవాడ ఫార్మా కంll కొరకు B.Sc./ MSc., కెమిస్ట్రీ బాయ్స్ కావలెను. జీ: 10వేలు. రిసెప్షన్, కంll ఆపరేటర్స్, సెక్యూరిటి గార్డ్స్ కూడా. #శ్రీరామ్ జాబ్ కన్సల్టెన్సీ ✆ 7036702677, 8367025593.

**ఉద్యోగమేళ** SKLM, VZM ప్రముఖ సంస్థలో ఉద్యోగాలు, అర్హత 10, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం శిక్షణా కాలంలో 5 వేలు. తరువాత 20 వేలు. ఇంటర్వ్యూ ఈరోజు, రేపు. సంll 9849553548.

### SECURITY GUARDS

**వైజాగ్‌లో స్టీల్‌ప్లాంట్,** షిప్‌యార్డు, RK బీచ్, & సాఫ్ట్‌వేర్ కంllలో పని కొరకు "సెక్యూరిటీగార్డ్లు" 10th పాస్, ఫెయిల్ జీతం: 15,000, 18,000 రూము భోజనం కలదు. Ph: 70953 09700 "వైజాగ్".

### గమనిక

**క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**



# పణుకువానివలసలో ప్రబలిన జ్వరాలు



జ్వరంతో బాధపడుతున్న సన్యాసమ్మ, అప్పలస్వామి తదితరులు

**జి.టి.పేట(మెంటాడ), న్యూస్‌టుడే:** మెంటాడ మండలం జి.టి.పేట పంచాయతీ పణుకువానివలసలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వారం రోజులుగా పలువురు గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. తలనొప్పి, కాళ్లు చేతులు లాగడం, ఒళ్లు తూలుతున్నట్లుగా ఉండడం, చలితో జ్వరం తగ్గిపోయి వస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. వైద్య సిబ్బంది గ్రామానికి రాకపోవడంతో ప్రైవేటు వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నారు. మరోవైపు గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణ అధ్వానంగా ఉంది. కాలువలు లేకపోవడంతో రహదారి పక్కనే నీరు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రస్తుతం గ్రామంలో ఈదుబిల్లి సన్యాసమ్మ, గేదెల అప్పలమ్మ, ఈదుబిల్లి అప్పలస్వామి, చినరాయుడు, శిడగం పైడితల్లి, గేదెల ఎరుకలమ్మ, చిన్నయ్య, శిడగం రమణ, ఈదుబిల్లి లక్ష్మమ్మ, శిడగం నాగమ్మ, గేదెల ఎరుకయ్య, పైడితల్లమ్మ, సత్యవతితో పాటు మరికొందరు జ్వరాలతో బాధపడుతన్నట్లు గ్రామస్థులు తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించాలి



కృష్ణయ్యకు వినతిపత్రం అందిస్తున్న మధు, భాస్కరరావు

**విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే:** కేంద్రప్రభుత్వం విజయనగరం జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ముద్దాడ మధు, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్నూరు భాస్కరరావు ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర బీసీ సదస్సులో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి విజయనగరం జిల్లా వెనుకబాటు తనం తీసుకువెళ్లాలని మధు, భాస్కరరావు కోరారు. బీసీలకు రిజర్వేషన్ల శాతం పెంచాలని, రాజకీయంగా ప్రాధాన్యం కల్పించాలని విన్నవించనట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు నిర్వహించిన సమయంలో జిల్లాకు కొత్త పరిశ్రమలు మంజూరు చేయాలని విన్నవించిన్నట్లు వారు పేర్కొన్నారు.

## శ్రీమయూరి నృత్యాలయకు బిరుదులు ప్రదానం





శ్రీదేవికృష్ణకు కళాసారధి బిరుదుతో సత్కరిస్తున్న అతిథులు

**విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే:** విజయనగరం శ్రీమయూరి నృత్యాలయ సంస్థకు రాష్ట్ర స్థాయిలో కళాసారధి, కళామయూరీ బిరుదులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయుల సమక్షంలో మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ ఈనెల 26న విజయవాడలోని మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో సంస్థ వ్యవస్థాపకులు శ్రీదేవికృష్ణకు కళాసారధి బిరుదు, ఆ సంస్థలో శిక్షణ పొందుతున్న 11 మంది చిన్నారులకు కళామయూరీ బిరుదు ప్రదానం జరిగింది. కూచిపూడి కులపతులు సిద్దేంద్రయోగి, కూచిపూడి కళాపీఠం ప్రిన్సిపల్ వేదాంతం రామలింగశాస్త్రి, తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయులు 12వ తరం తాళ్లపాక సందీప్ కుమార్, ఎన్.అరుణకుమారి చేతుల మీదుగా ఈ బిరుదులు అందుకున్నారు. వీరు ప్రదర్శించిన శ్రీనివాస కల్యాణం నృత్యరూపకానికి ప్రశంసలు దక్కాయి.

## నేడు రాష్ట్ర మంత్రి గంటా రాక

**విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే:** రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం పదిన్నర గంటలకు చేరుకని కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాల్లో పాల్గొంటారని సమాచార పౌరసంబంధాలశాఖ సహాయ సంచాలకులు రమేష్ తెలిపారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో శ్రీనివాసరావుకు చోటు



**విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే:** జిల్లాలో సీతానగరం మండలం జానుమల్లువలసకు చెందిన గణిత ఉపాధ్యాయుడు యాళ్ల శ్రీనివాసరావుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. శ్రీనివాసరావు నారాయణ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గణితంపై సెవెన్ వేల్యూమ్ ఆఫ్ బుక్ రాశారు. 2013లో కేరళలో జరిగిన అంతర్జాతీయ గణిత సదస్సులో పాల్గొని పైథాగ్రస్ సిద్ధాంతాన్ని వంద పద్ధతుల్లో వివరించారు. భవిష్యత్తులో గిన్నీస్, మలేషియా బుక్ రికార్డ్సు సాధించాలన్నది తన లక్ష్యమని పేర్కొన్నారు.

# మానవసేవే మాధవ సేవగా ముందుకు సాగుతాం

● పేద విద్యార్థులకు రూ.2.60 లక్షల ఉపకారవేతనాలు పంపిణీ ● పువ్వాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





విద్యార్థికి ఉపకారవేతనం అందిస్తున్న జైహింద్ తదితరులు

**విజయనగరం కోట, న్యూస్‌టుడే:** మానవసేవే మాధవ సేవ నినాదంతో స్థాపించిన పువ్వాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని వ్యవస్థాపకుడు జైహింద్ పేర్కొన్నారు. ఆదివారం పువ్వాడ ట్రస్ట్ మూడో వార్షికోత్సవం సందర్భంగా డిగ్రీ, ఇంజినీరింగ్, పదో తరగతి విద్యార్థులకు రూ.2.60 లక్షల ఉపకార వేతనాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు నిరంతరం చేయూతనిస్తామన్నారు. డబ్బు లేదని ఏ విద్యార్థి చదువుకు దూరంగా ఉండరాదని, తాము సాయం చేసిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగావకాశాలు పొందిన అనంతరం ఇతర పేద విద్యార్థులను ఆదుకోవాలని ఆయన సూచించారు. విజ్ఞానభారతి ప్రధానోపాధ్యాయుడు సీతరామకృష్ణాచార్యులు మాట్లాడుతూ లక్ష్యసాధనతో చదివితే విజయం సాధిస్తారని చెప్పారు. సాహితీవేత్త ఎ.గోపాలరావు మాట్లాడుతూ పువ్వాడ ట్రస్ట్ చేస్తున్న సేవలు అమ్యూలమైనవన్నారు. విద్యావేత్త సర్వేశ్వరరావు మాట్లాడుతూ మంచి ఆశయంతో కుటుంబ సభ్యులందరూ కలిసి ఇటువంటి సేవ చేయడం గొప్ప విషయమని ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఇంటరులో జిల్లా స్థాయిలో రాణించిన వి.సాయికుమార్, డి.మేఘశ్రీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ శ్రీహరి, పి.గిరిధర్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రాణాల మీదకు.. ..తెచ్చుకోవద్దు

**పిడుగు.. ఈ పేరు చెబితే చాలు ఇప్పుడు జిల్లా ప్రజానీకం వణికిపోతోంది. రెండ్రోజుల వ్యవధిలో జిల్లాలో ఏడుగురు దీనిబారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో రక్షణ ప్రాంతంలో ఉండేందుకు ప్రయత్నం చేయాలి. అది జరగకపోవడంతో విలువైన ప్రాణాలు కొల్పోవాల్సి వస్తోంది. ఇంతకీ పిడుగు ఎలా పడుతుంది, ఆ సమయంలో దానిలో ప్రవహించే విద్యుత్తు ప్రవాహ సామర్థ్యం ఎలా ఉంటుంది, అది భూమిని తాకితే పర్యవసనాలు ఎలా ఉంటాయి, వజ్రపథ్ యాప్‌తో ఎలా బయటపడొచ్చు, ఒకవేళ పిడుగు బారిన పడితే ప్రభుత్వం ఎలా పరిహారం అందిస్తుంది తదితర అంశాలు తెలుసుకుందాం..**

- కనీస జాగ్రత్తలతో ప్రాణాపాయం నుంచి దూరం కావచ్చు
- అందుబాటులో ఆధునిక పరిజ్ఞానం
- పిడుగుపాటుతో రెండు రోజుల్లో జిల్లాలో ఏడుగురు మృత్యువాత
- అప్రమత్తతతోనే నష్ట నివారణ


న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం/ సాలూరు గ్రామీణం

తొలకరి జల్లులు.. ఈ మాట వింటే చాలు రైతుల మనసులు పులకించిపోతాయి. అదే సమయంలో పిడుగులు సైతం ప్రాణాలు తీస్తాయి అన్న ఆందోళన. ఉరుములు, మెరుపులతో పడే పిడుగులు మాత్రం ప్రాణాంతకాలే. పొలాల్లో సంచరించే మనుషులు, పశువులూ చినుకుల నుంచి రక్షణ పొందడానికి చెట్ల కిందకు చేరతారు. ఇంట్లో ఉన్నవారు వర్షం ఎలా పడుతుందో అంటూ చూసేందుకు ఆరుబయట నిలుస్తారు. ఇలా ఊహించకుండా ఆకాశం నుంచి ఉత్పన్నమయ్యే ఒక మెరుపుతీగ పెద్ద శబ్దంతో సమీపంలో నేలను తాకగానే బయట ఉన్నవారంతా ఒక్కసారిగా దాని ప్రభావానికి గురై ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించడం కోసం రాష్ట్రప్రభుత్వం అంతరిక్ష పరిశోధనా కేంద్రం(ఇస్రో) సహకారంతో ముందస్తు హెచ్చరికల వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. అయినప్పటికీ పిడుగుల బారిన జిల్లా ప్రజానీకం పడుతూనే ఉంది.

## ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది

మెరుపుతో కూడిన ఉరుము చాలా తీవ్రతను చూపుతుంది. దీనివ్యాసం 2 నుంచి 5 సెం.మీ. వరకు ఉంటుంది. కొన్ని మిల్లీసెకన్లలో గాలిని 30 వేల డిగ్రీల సెంటిగ్రేడుకు వేడిచేస్తుంది. మెరుపులో ఉండే విద్యుత్తు శక్తి 90 శాతం వరకు వేడి రూపంలో విడుదల చేస్తుంది. ఇది త్వరగా వాతావరణంలోకి చొచ్చుకుపోతుంది. దీని షాక్‌వేవ్ మొదటి పది మీటర్ల వెలుపల ఉంటుంది. దీని తర్వాత ఇది ఉరుముగా మారి ధ్వని తరంగంగా మారుతుంది. పిడుగును తేమ, గాలివేగం, వర్షం ప్రభావితం చేస్తాయి. ఆ సమయంలో భూమ్యాకర్షణ ఫలితాన్ని బట్టి సమీపంలో ఉన్నవారిని మృత్యువాతకు గురయ్యేలా లేకుంటే వినికిడి లోపాన్ని గాని కలుగజేస్తుంది. ఆ సమయంలో దీనిశబ్దం ఒక విమాన వేగం నుంచి వచ్చే శబ్దానికి పదిరెట్లు ఎక్కువగా ఉంటుంది.

**పరిహారం ఉంది సుమా :** పిడుగుపాటుకు గురై మృత్యువాత పడితే వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ నుంచి బాధితులకు పరిహారం అందుతుంది. ఎవరైనా పిడుగుపాటుకు గురై ప్రాణాలు కొల్పోతే వెంటనే బాధితులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారికి తెలియజేయాలి. ఆయన వెంటనే ఆ మండల తహసీల్దారుకు సమాచారం అందిస్తారు. ఆపై వెంటనే సమాచారం కలెక్టరు, ఆపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖకు చేరుతుంది. వెనువెంటనే బాధిత కుటుంబానికి రాష్ట్ర విపత్తులు నిర్వహణ శాఖ నుంచి రూ.4 లక్షల వరకు పరిహారం అందుతుంది. బాధితులు ఎవరైనా సరే ఆయా మండలాల్లో పిడుగుపాటుకు గురైతే నేరుగా తహసీల్దారు కార్యాలయాన్ని సంప్రదిస్తే సరిపోతుందంటూ విజయనగరం, చీపురుపల్లి తహసీల్దార్లు టి.గోవిందరావు, ఆర్.ప్రసాద్‌పాత్రో చెబుతున్నారు.



**అరచేతిలో వజ్రపథ్ యాప్ :** ఇలాంటి విపత్తులు బారినపడి కుటుంబాలు అనాథలుగా మారిపోకుండా ఉండేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం ఇటీవల భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం(ఇస్రో) సహకారంతో వజ్రపథ్ యాప్‌కు రూపకల్పన చేసింది. స్మార్టుఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ యాప్‌ను గుగూల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి దిగుమతి చేసుకోని పిడుగులు పడే ప్రాంతాన్ని గుర్తించవచ్చు. ఈ యాప్‌లో ఉండే ఎరుపు, నారింజ, పసుపుతో పాటు నీలిరంగు వలయాలను అనుసరించి ఏ ప్రాంతంలో పిడుగు పడుతుంది, మనం ఎంతవరకు రక్షణ పొందవచ్చో మనకు తెలుపుతుంది. నారింజ వలయం చూపెడితే ఒక మోస్తరు ప్రమాదం ఉన్నట్టుగా లెక్క. పసుపు వలయం తక్కువ ప్రమాదానికి గురి చేస్తుంది. నీలిరంగు వలయంతో పిడుగుపాటుకు మనం చాలాదూరంగా ఉన్నట్లు అంచనా వేసుకోవచ్చు.

## ఇవి మీకు తెలుసా

- సాధారణ పిడుగులో 30 వేల ఆంపియర్లు, 30 కోట్ల వోల్టుల విద్యుత్తు ఉంటుంది.
- మన ఇళ్లల్లో ప్రవహించే విద్యుత్తు 220 వోల్టులు, 5 నుంచి 15 ఆంపియర్ల కరెంటుతో ఉంటుంది. అంటే పిడుగు పది లక్షల నుంచి కోటి రెట్లు ప్రమాదకరం.
- మెరుపు/ పిడుగు వేగం సెకనుకు 60 కిలోమీటర్లకు పైగా ఉంటుంది.
- పిడుగుపాటుకు గురైన వ్యక్తిని ముట్టుకోవచ్చు. ఎలాంటి ప్రమాదం ఉండదు. అత్యవసర వైద్యచికిత్సకు వెంటనే తరలించాలి.

## ఇలా బయటపడొచ్చు

- పిడుగు ఎప్పుడైనా ఎత్తైన ప్రదేశాలను తాకుతుంది. అందుకనే తక్కువ ఎత్తైన ప్రదేశాల్లో మనం ఉండాలి.
- భారీవర్షం కురిసే ప్రాంతంలో కనీసం 16 కిలోమీటర్ల పరిధిలో పిడుగు ఎక్కడైనా పడొచ్చు. అందుకనే భారీవర్షానికి వీలైనంత దూరంగా ఉండడం మేలు.
- పిడుగుపాటుకు గురైన వారంతా బయట ఉన్నవారే. అందుకనే ఏదైనా మానవ నిర్మిత పైకప్పు కింద నిల్చోవడం ఉత్తమం.
- ఇంటికి ఉండే కిటికీలు, తలుపులు వర్షం పడే సమయంలో మూసివేయాలి.
- ఆఖరి ఉరుము వినబడిన అర్ధగంట వరకు బయటకు రాకూడదు.
- లోహపు వస్తువులకు దూరంగా ఉండాలి.
- భారీ ఉరుములు పడుతున్నప్పుడు ఇంట్లో విద్యుత్తు సాయంతో నడిచే అన్ని వస్తువులకు విద్యుత్తు సరఫరాను నిలిపేయాలి.
- ద్విచక్రవాహనంపై వెళ్తున్నప్పుడు సురక్షిత ప్రదేశానికి అంటే మానవ నిర్మాణం చేసిన భవనంలో ఉండేలా చూసుకోవాలి.
- ఎత్తు తక్కువగా ఉండే చెట్లవద్ద రక్షణ పొందొచ్చు. ఎత్తు ఎక్కువగా ఉన్న చెట్ల వద్ద ఎట్టి పరిస్థితులోనూ నిల్చోరాదు.
- ఖాళీగా ఉన్న విశాల మైదానంలో ఉంటే చెవులలో వేళ్లు పెట్టుకుని మూసుకొని, మోకాళ్లలో తలపెట్టుకొని నేలమీద కూర్చోవాలి.



జిల్లాలో శనివారం ఎస్.కోట నియోజకవర్గంలో ఎల్.కోట మండలం ఖాసాపేట, కూర్మవరం, కలగాడ గ్రామానికి చెందిన ఒకరు మొత్తం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క ఖాసాపేటలోనే ముగ్గురు మృత్యువాత పడ్డారు.

**పిడుగు అంటే :** మేఘాల లోపల చిన్న మంచుకణాలతో ఉరుము ఢీకొనడంతో భారీ విద్యుత్తు ప్రవాహ తీగగా మారుతుంది. ఇలా మారిన మెరుపు తీగ మేఘాల నుంచి గాలిలోకి, గాలినుంచి నేలను వాయువేగంతో పెద్ద శబ్దంతో తాకుతుంది. ఈ సమయంలో దీని విద్యుత్తు ప్రవాహం కొన్ని వేల కిలోవాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ సమయంలో సమీపంలో ఎవరు ఉన్నా దీని ప్రభావానికి గురై శరీరం అంతా కాలిపోయి వెనువెంటనే మృత్యువాత పడేందుకు అవకాశం ఉంటుంది.

# ఆర్టీసీ పార్శిల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## నెక్ రీజియన్ ఆర్.ఎం.అప్పన్న



పార్శిల్, కొరియర్ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అప్పన్న

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ పార్శిల్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నెక్ రీజియన్ ప్రాంతీయ ప్రబంధకుడు పి.అప్పన్న విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో ఎ.ఎన్.ఎల్. కొరియర్ సేవల గడువు ఈనెల 25తో పూర్తవటంతో ఆదివారం నుంచి ఆర్టీసీ ఈ సేవలకు పూర్తి స్థాయిలో స్వీకరించింది. ఇందుకు సంబంధించిన ప్రత్యేక పార్శిల్, కొరియర్ సేవా కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈ కేంద్రాన్ని ఆర్.ఎం.అప్పన్న రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి తొలి పూజతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్శిల్ రంగం సంస్థలో ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రధాన వనరుగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రారంభంలో తలెత్తే చిన్నపాటి అవాంతరాలు, సమస్యలను అధిగమించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలు అందివ్వగలమన్నారు. ప్రస్తుతం వస్తున్న వాణిజ్య ఆదాయం కన్నా ఐదు రెట్లు వృద్ధి రావాలన్నారు. డిప్యూటీ సీటీఎం ఎన్.వి.ఆర్.వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మరింత బాధ్యతతో పార్శిల్ సేవలు నిర్వర్తించటం ద్వారా సంస్థలో నూతన అధ్యాయానికి నాంది పలకాలన్నారు. ఎన్.ఎం.యు. రీజనల్ అధ్యక్షులు ఎస్.రాములు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి టి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ సంస్థ సర్వతోముఖాభివృద్ధికి యూనియన్ల తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పార్శిల్ బద్రతకు చర్యలు చేపడతామని డిపో ప్రబంధకులు వేణుగోపాల్ స్పష్టం చేశారు. సేవలు 24 గంటలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ ప్రబంధకులు కె.ఆర్.ఎస్.శర్మ, స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, ఎస్.ఎస్.రావు, కె.రాంబాబు, రాజు, పరమేశ్వర్రావు పాల్గొన్నారు.



# ఆదిత్యుని సన్నిధిలో కలెక్టరు వివేక్

అరసవల్లి, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామిని జిల్లా కలెక్టరు వివేక్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేకపూజలు చేశారు. సూర్యనమస్కారాలు, కిరణాలు, ఆలయ విశిష్టతను తెలియజేశారు. అనివెట్టి మండపంలో అర్చకులు ఆశీర్వదించారు.

● నాటకంలో భాగంగా విజయనగరం జిల్లాలోని బొంకులదిబ్బ, కస్పా, అయ్యకోనేరు, మధుపాడ, గరికివలస, పార్వతీపురం, కృష్ణరాయపురం అగ్రహారం ప్రాంతాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపుర(అగ్రహారం, అమలాపురం, రాజమహేంద్రవరం, విశాఖ జిల్లాలోని సింహాచలం తదితర ఊర్ల నిజమైన పేర్లు వస్తాయి. దాన్నిబట్టి ఆయా ప్రాంతాల్లోని సజీవ పాత్రల్నే గురజాడ ఎన్నుకున్నారనిపిస్తుంది.

● కన్యాశుల్కం నాటకం తొలిముద్రణ 1897లో జరిగినా అంతకుముందే 1892లో ఆగస్టు 13వ తేదీన విజయనగరంలోనే కన్యాశుల్కం తొలి నాటక ప్రదర్శన జరిగింది.

● ఒక్క తెలుగు భాషలోనే కాక ఆంగ్లం, రష్యన్, తమిళ, హిందీ భాషల్లోకి అనువాదమై ప్రచురితమైంది నాటకం. నాటి సమాజ స్థితిగతులు, విజయనగరంలో అప్పటి పరిస్థితులను నాటకంలో చూపించారు.

● అమ్మాయిలను అమ్ముకునే సాంఘిక దురాచారాన్ని, నాటకంలో ఎండగట్టారు. బాల్యవివాహాలతో చిన్నతనంలోనే భర్తల్ని కోల్పోయి జీవితాంతం నరకం అనుభవిస్తున్న మహిళల దీనస్థితిపై పదునైన బాణం ఎక్కుపెట్టారు. చిత్రమేమిటంటే నాటకంలో అత్యంత కీలకమైన మధురవాణి పాత్ర సైతం విజయనగరంలోని ఓ వీధిలో(శివ శివా.. ఇప్పటికీ ఆ వీధి ఉంది) ఉండే నిజమైన వేశ్యని చూసే తీర్చిదిద్దారని చెబుతారు.

## బెంగాల్‌లో పుట్టి ఉంటే నోబెల్ వచ్చుండేది



ఆధునిక తెలుగు సాహిత్యంలో కాలానికి అతీతంగా రచన అంటూ ఉందంటే అది కన్యాశుల్కం.. 125 ఏళ్లలో కన్యాశుల్కాన్ని మించిన నాటకం ఇంతవరకూ రాలేదు. కనుచూపుమేరలో వస్తుందని కూడా నేను భావించట్లేదు.. శ్రీశ్రీ తన జీవితంలోని ప్రతి సన్నివేశం గురించి నిర్వచించాల్సి వస్తే కన్యాశుల్కంలోని మాటలతో చెప్పేవారు. ఆయనే కాదు ఎవరైనా సరే జీవితంలో ఏ వృత్తిలో ఉన్నవారైనా సరే దైనందిన జీవితంలో ఎదురయ్యే ప్రతి పట్టానికి సరిపడా మాటో, వాక్యమో కన్యాశుల్కంలో ఉంటుంది.. అందుకే ఎన్నో నాటకాలు వచ్చినా కన్యాశుల్కం తెలియకుండానే ప్రజల నోళ్లలో నానుతుంది. అంటే ప్రతీ ఫొటోకి క్యాప్షన్ రాసినట్లే జీవితంలో ప్రతి దృశ్యానికి క్యాప్షన్ కన్యాశుల్కంలో ఉంటుంది. అంతేకాదు విచిత్రమేమిటంటే అప్పటివరకూ కథానాయకుడంటే కేవలం ధీరోదాత్తుడిగా, రాముడు మంచి బాలుడిలా చూపిస్తూ వచ్చారు. కాని గిరీశం అనే ఒక కుటిల బుద్ధి ఉన్న వ్యక్తిని, అవకాశవాదిని కథను నడిపించే నాయకుడిగా పెట్టి రాశారు. అప్పటివరకూ సినిమా చూసే వేశ్య వృత్తి చేసే మధురవాణి పాత్రని ఉదాత్తంగా చూపించి నాటకాన్ని నడిపించారు. గురజాడ తెలుగునాట కాక ఏ బెంగాల్‌లోనో పుట్టి ఉంటే కచ్చితంగా ఆయనకు ఠాగూర్ కంటే ముందే నోబెల్ బహుమతి వచ్చి ఉండేది.

**- సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీ రచయిత**


## హృదయాల్లో గూడుకట్టుకుంది



ఒకనాడు కన్యాశుల్కమనే దురాచారం, బాల్యవివాహాలతో సమాజమంతా అల్లకల్లోలమైన పరిస్థితుల్లో కన్యాశుల్కం నాటకం ద్వారా ప్రజల్ని చైతన్యపరిచి కలానికున్న బలాన్ని చాటి చెప్పిన మహనీయుడు గురజాడ. సంఘ సంస్కరణ కోసం అనేకమంది అనేక రచనలు చేసుంటారు కాని దాని ఫలితాన్ని సాధించింది మాత్రం గురజాడే.. కందుకూరి వంటివారు సంస్కరణవాదానికి ఆద్యులైతే దాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లినవారు మాత్రం గురజాడే. 125 ఏళ్ల క్రితం రాసిన కన్యాశుల్కం మొట్టమొదటిగా ప్రదర్శించినా అనాటి నుంచి ఈనాటి వరకూ తెలుగు నాటక చరిత్రలో ఆ స్థానం పదిలంగా నిలిచిపోయింది. డామిట్ కథ అడ్డం తిరిగింది, తాంబూలాలిచ్చేశా.. తన్నుకుచావండి లాంటి సంభాషణలు నేటికీ ప్రజల నోళ్లలో నానుతూ ఉంటాయి. తెలుగు ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్న నాటకమంటూ ఉందంటే అది కన్యాశుల్కం..

**- మండలి బుద్ధ ప్రసాద్, ఉపసభాపతి**

## వెయ్యేళ్లయినా బతికే ఉంటుంది



కన్యాశుల్కం ప్రపంచ సాహిత్యంలో అద్భుతమైన నాటకం.. అది వందేళ్లు కాదు వెయ్యేళ్లైనా సమాజంలో ఉంటుంది. అందులో ప్రస్తావించిన సామాజిక సమస్యలు ఇప్పటికీ వేరే రూపంలో వెర్రి తలలు వేస్తున్నాయే తప్ప చావలేదంటే గురజాడకి ఎంతటి ముందుచూపో అర్థం చేసుకోవచ్చు. నాటకంలో గిరీశం వచ్చీరాని ఇంగ్లిషు ముక్కలతో నానాహడావుడి చేస్తుంటాడు. ఇప్పుడు సమాజంలో అలాంటి గిరీశాలు ఎంతోమంది కనిపిస్తున్నారు కదా..

**- యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు**

## ఇప్పటికీ ఆ పాత్రలు కనిపిస్తాయ్



కన్యాశుల్కం ఇప్పటికీ అందరిలో ఉందంటే సమాజంలో ఉన్న సజీవ పాత్రలే చూపిస్తూ గురజాడ రాశారు. ఆ రోజుల్లో సమాజంలో వ్యవస్థలన్నీ ఏ తప్పుదారిలో వెళుతున్నాయో ప్రజల భాషలో ప్రజల మాటల ద్వారా చెప్పిస్తూ నాటకం రాశారు. అది అత్యంత సహజంగా.. అందుకే ఎప్పటికీ అది పాతబడదు.. ఆ పాత్రలు ఇప్పటికీ మన కళ్లకు కనిపిస్తున్నాయి.. అవన్నీ కన్యాశుల్కం తరహాలో రాసినవి కాదు కాబట్టే ఇతర నాటకాలేవీ ఇన్నేళ్లు కనిపించడం లేదు. కన్యాశుల్కం పుక్కిటి పురాణం కాదు. అలాంటి నాటకం మరోటి లేదు. కనబడదు..

**- చాగంటి తులసి, ప్రముఖ రచయిత్రి**

నాటకాల్ని టీవీలు, సినిమాలు ఎప్పుడో చుట్టుముట్టేసినా నేటికీ ఎక్కడ నాటక ప్రదర్శన జరిగినా కన్యాశుల్కం ఉండాల్సిందే.. భారతీయ సాహిత్యంలోనే ఇంత కాలంపాటు సజీవంగా నిలిచిన మరో నాటకం ఉందా అంటే బుర్రలకు పదును పెట్టాల్సిందే. ఇన్నేళ్లు బతికిందంటే ప్రజల నాలుకలపై నానుతుందంటే అసలేముంది కన్యాశుల్కంలో..? ఏమిటంట అంత గొప్పతనం? అని దాని గురించి తెలియని నేటి యువత ఎవరైనా అడిగితే రచనలో అణువణువునా జీవముంది.. అందరినీ కట్టిపడేసే సజీవ పాత్రలున్నాయని తడుముకోకుండా సమాధానం చెప్పొచ్చు. వ్యవహారిక భాష.. సామాన్యులకు అర్థమయ్యే సరళమైన పదాలు.. అందరి నోళ్లలో నానే నుడికారాలు.. ప్రజల జీవనశైలిని ప్రతిబింబించే మాండలికాలు.. ఆకట్టుకునే శిల్పం.. నాటి సమాజంలో నెలకొన్న దురాగతాలపై పదునైన మాటల తూటాలు.. అన్నీ కలగలిస్తేనే కన్యాశుల్కం నాటకం..

**- ఈనాడు, విజయనగరం**

## స్వయం ప్రకాశం



1888లో సమాజంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ దురాచారంపై కఠిన చట్టం తీసుకురావాలంటూ ఆనందగజపతి రాజు మద్రాసు కౌన్సిల్‌కి లేఖ రాశారు. కాని అది కేవలం ఓ ప్రాంతానికి, కొన్ని కుటుంబాల్లో ఉన్నవి కాబట్టి వారి ఆచార, వ్యవహారాలు దెబ్బతింటాయని కౌన్సిల్ తిరస్కరించింది. ఆనందగజపతిరాజుకి అత్యంత సన్నిహితుడైన గురజాడ అప్పటికే సమస్యని గుర్తించారు కనుక ఆ దురాచారాన్ని రూపుమాపాలన్న ఉద్దేశంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రజల వాడుకభాషలో కన్యాశుల్కం నాటకం రాశారు. అందుకే గిరీశం, మధురవాణి లాంటి పాత్రలున్నా నాటకానికి వారి పేరు పెట్టకుండా కన్యాశుల్కం పేరు పెట్టారు. కన్యాశుల్కం స్వయం ప్రకాశం.

**- గురజాడ వెంకట ప్రసాద్, గురజాడ మునిమనవడు**

## నాటకంలో కల్పన లేదు



కన్యాశుల్కం నాటకంలో ఏ ప్రాంతం, ఘటన కల్పన కాదు. ఈ ఘటన ఎక్కడది అంటే చూపించగలం. యథార్థ పాత్రలన్నీ ఓ చోటకు కూర్చి అద్భుతమైన దృశ్యశ్రవ్యకావ్యం రాశారు. ఆ పాత్రల చేత పలికించే ప్రతి మాటలోను మాండలికం, జాతీయాలు, నుడికారాలు దొర్లేలా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే 125 ఏళ్లయినా ఇంకా కొత్తగానే ఉంది.

**- జక్కు రామకృష్ణ, సాహితీవేత్త, విజయనగరం**

## అది మన అదృష్టం



125 ఏళ్లయినా ఇప్పటికీ నిత్యనూతనంగా, సజీవంగా ఉండే ఏకైక నాటకం కన్యాశుల్కం. అసలు నటులు ఎలా నటించాలి, పాత్ర ఎలా చిత్రీకరించాలి, దర్శకత్వం ఎలా చేయాలన్నది కన్యాశుల్కం నాటకంతోనే చెప్పారు. పైగా అలాంటి అద్భుత నాటకం విజయనగరం నుంచి రావడం మన అదృష్టం.. ప్రస్తుతం విదేశాల్లో థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ ఎలా ఉందో ఆ స్థాయిలో 125 ఏళ్ల క్రితమే రాయడమంటే సాధారణ విషయం కాదు. ఆ నాటకంలో ఉన్న పాత్రలు ఈ రోజుకి సమాజంలో ఉన్నాయంటే అది గురజాడవారి గొప్పతనం..


**- కాపుగంటి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి, గురజాడ సమాఖ్య**

## తొలిసారి వాడుకభాషలో రాసిన నాటకం



భారతదేశ సాహిత్యంలో తొలిసారి ప్రజలు మాట్లాడే భాషలో నాటకం కన్యాశుల్కం.. అప్పటికి తెలుగు భాష నాటకం రాయడానికి పనికిరాదన్న అపప్రద ఉండేది. దాన్ని రూపుమాపడానికే వాడుక భాషలోనే కన్యాశుల్కాన్ని రాశానని స్వయంగా గురజాడ తన ముందుమాటలో రాశారు. గురజాడ 150వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఎనిమిది గంటల నాటకం వేశారు. నాటకం జరుగుతుండగా స్టేజి మీద నటుల డైలాగ్ కాస్త ఆలస్యమైనా సరే ప్రేక్షకుల నుంచే అవి వినిపించేవి. అంటే కన్యాశుల్కం ప్రజల్లో ఎంతగా చొచ్చుకుపోయిందో, ఇప్పటికీ ఎంత ఆదరణ ఉందో చెప్పడానికి నిదర్శనమది.

**- వేదగిరి రాంబాబు, రచయిత**



ఇక్కడ కనిపిస్తున్న చిత్రం చూశారా... ఈ స్థలంలోనే మొట్టమొదటిసారిగా విజయనగరం డాబాగార్డెన్స్‌లో కన్యాశుల్కం నాటకం ప్రదర్శించారు.

# మదిమదినా మహాకావ్యం

## ...మరెవరూ చెక్కలేని సాహితీ శిల్పం

● కన్యాశుల్కంతో విజయనగరానికి ప్రపంచ ఖ్యాతి ● 125 కాదు.. వెయ్యి ఏళ్లయినా ఆణిముత్యమే



**1890** నాటికి సామాజిక పరిస్థితులు ఎలా ఉండేవో, అప్పటి మూఢ విశ్వాసాలేమిటో తెలియజెప్పుతూ సామాజిక మార్పు కోసం గురజాడ రాసిన నాటకం కన్యాశుల్కం.. అప్పట్లో ప్రజలు విద్యావంతులు కాదు కాబట్టి దృశ్యరూపంలోనైతేనే ఎక్కువమందికి చేరువవుతుందన్న ఉద్దేశంతోనే నాటక రూపంలో తీసుకొచ్చారు.

125 ఏళ్ల ప్రయాణం.. అదేమీ తక్కువ సమయం కాదు.. ఇన్నేళ్ల చరిత్రలో కన్యాశుల్కాన్ని ఆకాశానికి ఎత్తినవారున్నారు.. తమ అర్థం లేని విమర్శలతో పాతాళానికి తోసేద్దామని ప్రయత్నించినవారూ ఉన్నారు. అయితే కన్యాశుల్కం నాటకం మాత్రం పొగడ్తలు, విమర్శలకు అతీతంగా 19వ శతాబ్దం నుంచి 21వ శతాబ్దం వరకూ ప్రయాణించింది. ప్రయాణిస్తూనే ఉంది. కన్యాశుల్కాన్ని 1897లో తొలి ప్రతి వచ్చిన తరువాత గురజాడ దాన్ని తిరగరాసి మధురవాణి పాత్ర పరిధిని పెంచుతూ 1907లో రెండోప్రతిని తీసుకొచ్చారు. గిడుగు రామ్మూర్తి పంతులు కుమారుడు సీతాపతి ఓ సందర్భంలో ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ కేవలం వేశ్య పాత్రకి అంత ప్రాధాన్యమిచ్చారంటూ యువతని ఆకర్షించడానికే అలా రాశారా అని అడిగేశారు. దానికి గురజాడ నవ్వుతూ తక్కువ కులంలో పుట్టి వేశ్య వృత్తి చేస్తున్నా మధురవాణి తత్వం మంచిదని చూపించానని, అగ్ర కులంలో పుట్టినా తప్పుడు మనిషి కాబట్టి గిరీశాన్ని ఊరి నుంచి వెళ్లగొట్టినట్లుగా రాశానని బదులిచ్చారట..

### సజీవ పాత్రలే బలం


ప్రపంచ సాహిత్యాన్ని ఔపోసన పట్టడమే కాకుండా చుట్టూ ఉన్న సమాజాన్ని చదివితేనే ఇలాంటి రచన చేయగలుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక్కో ఘట్టం ఒక్కో ఆణిముత్యమే.. గిరీశం, మధురవాణి, సౌజన్యారావు పంతులు లాంటి పాత్రల్ని ఎవరైనా మరిచిపోగలరా.. వచ్చీరాని ఇంగ్లీషు ముక్కలతో మాట్లాడుతూ జిత్తులమారి నక్క పాత్రలో గిరీశం పాత్రని తీర్చిదిద్దిన తీరు అద్భుతమే. ఓ మందగోడ కేసుకి సంబంధించి 1572వ సెక్షన్ ప్రకారం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెన్ట్సు ఆక్టు కింద పక్కింటికి చెందినవారిని జైలులో పెట్టించేస్తానంటూ అగ్నిహోత్రావధానులతో గిరీశం ప్రగల్భాలు పలుకుతాడు. వాస్తవానికి అసలు చట్టంలో 1572 సెక్షనే లేదు. అంతా గిరీశం దబాయింపు సెక్షనే.. సమాజంలో ఇలాంటి మేక వన్నె పులులుంటారంటూ హెచ్చరించడానికే గిరీశానికి గురజాడ ప్రాణం పోశాడేమో అనిపిస్తుంది.

### నాటి పరిస్థితులే కళ్లకు కట్టి...


తొలిప్రతిలో రాసిన మధురవాణి పాత్రకు అంత ప్రాధాన్యం లేదు. 1907లో రెండోప్రతి రాసేనాటికి గురజాడ ఆ పాత్ర పరిధిని మరింత పెంచారు. మేలురకం కాషాయపు అంగీ ధరించి మహాజ్ఞానిలా నటించే ఒక యోగి పుంగవుడు ఉండేవాడని, మహా పండితుడిలా పామరజనాన్ని ఆకర్షించగలడని ఓ నిజజీవిత వ్యక్తి గురించి 1895 మార్చి 25వ తేదీనే గురజాడ తన డైరీలో రాసుకున్నారు. అతడిని బట్టే కన్యాశుల్కంలో బైరాగి పాత్ర(ప్రాచీన కవి వేమన్నని సైతం తన తాతగా చెప్పుకొనే మాయగాడు) చిత్రించారని చెబుతారు. అత్యున్నతంగా తీర్చిదిద్దిన సౌజన్యారావు పంతులు పాత్ర వీరేశలింగం పంతులుని ఉద్దేశించి రాసినట్లుగా పెద్దలంటారు. ఓడలపై స్మగ్లింగ్ సరకు రావడం గురించి చెప్పడం చూస్తే అప్పటి విశాఖ సమీప ప్రాంతాల్లో ఉన్న పరిస్థితుల కారణంగానే అలా రాశారని స్పష్టమవుతుంది. 1890 సంవత్సరానికి విశాఖపట్టణానికి రైల్వేలైను లేదు. అందుకే కన్యాశుల్కం ఆఖరి సన్నివేశంలో 'నీవు ఈ నిమిషమే స్టీమరందుకుని రాజమహేంద్రవరం వెళ్ళిపో'మ్మని గిరీశంతో సౌజన్యారావు పంతులు హెచ్చరించినట్లుగా తెలుస్తుంది. పొగతాగనివాడు దున్నపోతైపుట్టున్, డామిట్ కథ అడ్డం తిరిగింది లాంటి వాక్య ప్రయోగాలు ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతున్నాయి. ఇలా ప్రతీ పాత్ర, వాక్య ప్రయోగం, ప్రాంతాల ప్రస్తావన సందర్భోచితంగా సమాజానికి దగ్గరవే ఉన్నవే.. నాటి, నేటి పరిస్థితులకు కళ్లకు కట్టేవే.. అందుకే కన్యాశుల్కం నేటికీ సజీవంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## కన్యాశుల్కం లాంటి నాటకం మళ్లీ పుడుతుందన్న ఆశ లేదు

కన్యాశుల్కం 125 ఏళ్ల కిందట ఆవిర్భవించిన ఓ అనర్ఘ రత్నం.. దాని కాంతి రోజురోజుకి పెరగడమే తప్ప తరగడమన్నది లేదు. కన్యాశుల్కం అనే సమస్య చచ్చిపోయినా ఆ నాటకం ఇన్నేళ్లపాటు బతికి ఉందంటే గురజాడ మహాకవి అనడానికి అంతకంటే నిదర్శనం ఏముంటుంది.. కన్యాశుల్కం తొలి వ్యవహారిక నాటకమైనా దాంట్లో డైలాగుల రూపంలో వజ్రాలు పొదగడం గురజాడకే చెల్లింది.. నేను కన్యాశుల్కాన్ని దాదాపు వంద సార్లు చదివాను. కాని ఎప్పుడూ చదివినా అసలు ఈ డైలాగులు ఎలా రాశారా అని ఆశ్చర్యం కలుగుతూ ఉంటుంది. మన జీవితంలో ఏ సందర్భానికైనా ఒకటో రెండో డైలాగులు అచ్చు గుద్దినట్లు సరిపోతాయి. ఎవరైనా సరే మంచి నటుడు అవ్వడానికి కన్యాశుల్కాన్ని ఓ పదిసార్లు చదివితే చాలు.. అలాగే నటుడనేవాడికి ఎప్పటికైనా కన్యాశుల్కంలో ఏదో పాత్ర వేయాలని కోరిక ఉంటుంది. అందుకే నేను రాసిన వేరే సాంఘిక నాటకంలో గిరీశం పాత్రని ప్రవేశపెట్టి, నేను నటించి కోరిక తీర్చుకున్నాను. రష్యన్ భాషలోకి అనువదించిన ప్రతిని చూశాను. కన్యాశుల్కాన్ని ఎప్పటికైనా సినిమాగా తీయాలన్నది నా జీవిత ధ్యేయం.. గతంలోనే ఆ విషయాన్ని విజయనగరంలో ప్రకటించాను. కన్యాశుల్కం నాటకం మీద నేను గతంలోనే కంపేరిటివ్ స్టడీ చేశాను. సాధారణంగా కంపేరిటివ్ స్టడీ అంటే మరో నాటకంతో పోలుస్తూ ఉంటారు. గిరీశం-మధురవాణి, కరకటశాస్త్రి-రామప్పపంతులు, వెంకటేశం-మహేశం, బుచ్చమ్మ-లుబ్ధావధానులు కూతురు అలా పాత్రల్ని పోలుస్తూ ఒక స్టడీ సమర్పించాను. ఒక అత్యంత ప్రతిభామూర్తి పరిశీలన, పరిశోధన, ప్రతిభ అన్నీ రంగరించి రాసిన మహోన్నత నాటకం కన్యాశుల్కం.. నేను రష్యన్ ప్రతి కూడా చూశాను. కన్యాశుల్కం లాంటి నాటకం మళ్లీ పుడుతుందన్న ఆశ లేదు. దాంట్లో జీవం, జవం ఇప్పటికీ అలాగే ఉన్నాయి. ఎప్పటికీ అలాగే ఉంటాయి.



**- తనికెళ్ల భరణి,**
**ప్రముఖ సినిమా రచయిత, దర్శకుడు**



125 కన్యాశుల్కం

● నాటకంలో 'వద్దువద్దంటున్నా ఇంగ్లీషు చదువులో పెట్టావు.. మా కుటుంబానికి ఆంగ్లం అచ్చిరాదు.. పైగా మెరక పొలం మీద శిస్తు అంతా వాడి చదువుకే ఖర్చయిపోతుంది.. ఇంటిదగ్గర ఉండుంటే ఈపాటి నాలుగు అర్థాలు(వేదంలో భాగాలు) చెప్పేవాడిన'ని అగ్నిహోత్రావధాన్లు తన భార్య వెంకమ్మపై ఆగ్రహం వ్యక్తం చేస్తారు. ఆంగ్లంపై అప్పటికి కొద్ది కుటుంబాలకి, భవిష్యత్తులో సమాజానికి ఏర్పడబోయే మోజుని కళ్లకు కట్టారు.

**...ఇప్పుడు చూస్తే ఏ ఇంట్లో చూసినా ఆంగ్లమంటే మక్కువ లేనివారుండరు. జిల్లాలోనూ అనేక ఆంగ్ల బడులు పుట్టుకొచ్చేశాయి. మాతృభాషను విడిచి పర భాషా వ్యామోహంలో తేలుతున్నారు.**

● కన్యాశుల్కంలో పొగతాగనివాడు దున్నపోతైపుట్టున్ అని గిరీశం తన శిష్యుడు వెంకటేశంతో చెబుతాడు. అక్కడితో ఆగుతాడా చుట్టకాల్చడం బట్టే ఇంగ్లీషువాడు స్టీము యంత్రం కనుక్కున్నాడని హితోపదేశం చేస్తాడు..

**...చుట్ట స్థానాన్ని సిగరెట్లు ఆక్రమించాయే తప్ప ప్రస్తుత సమాజంలో దాదాపు ప్రతి నలుగురు మగవారిలో ఒకరు పొగ తాగనివారుండరు. జిల్లాలోనూ సిగరెట్, చుట్ట తాగేవారు అనేకమంది ఉన్నారు. దీంతో ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇదొక సంస్కృతిగా మారిపోయింది.**

● ఓ సన్నివేశంలో 'ఇన్నాళ్లు విడో మ్యారేజెస్ కూడదని చెప్పేవారే ఇప్పుడేంటి చేసుకోవచ్చంటున్నారు' అంటూ వెంకటేశం అమాయకంగా తన గురువు గిరీశాన్ని అడుగుతాడు. 'ఒపీనియన్సు అప్పుడప్పుడు ఛేంజి చేస్తూ ఉంటేనే కాని పొలిటిషన్ కానేరడు' అంటూ తనదైన శైలిలో గిరీశం బదులిస్తాడు.

**...ఆ వాక్యాలు చదువుతుంటే 124 ఏళ్ల తరువాత తన మునిమనవడు ప్రసాద్ కుటుంబ సభ్యులు ఇస్తున్న స్థలానికి బదులుగా మరో చోట స్థలమివ్వడానికి విజయనగరం పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యులు తిరస్కరిస్తారని, కొన్ని నెలల తరువాత వారి నిర్ణయాన్ని మార్చుకుని మళ్లీ ఆమోదిస్తారని ముందే ఆయనకు తెలుసునేమో అనిపించక మానదు..**

● 'మా ఇంటి పొరుగు సూరావధానులకీ మాకు మందడి గోడ విషయమై తెచ్చిన దావాలో మునసబు లంచం పుచ్చుకుని తీర్పు చెబితే జడ్జీ కోర్టులో అప్పీలు వేశా'నంటాడు అగ్నిహోత్రావధానులు..


**... ప్రస్తుతం లంచం తీసుకోని ప్రభుత్వ కార్యాలయాలు ఎన్ని ఉన్నాయంటే ఎవరైనా సమాధానం చెప్పడం కష్టమే.. జిల్లాలో ఇటీవల అనేకమంది ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ అనిశాకు పట్టుబడుతున్నారు. లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగడం లేదు. లంచగొండుతనంలో అనేక కార్యాలయాలు మునిగిపోయాయి.**

అసలు లంచం ఎప్పుడు పుట్టిందో తెలియదు కాని కన్యాశుల్యం లోను దాని ప్రస్తావన ఉంది.



## సమాజంలో కుళ్లుని కడిగిపారేశారు

కన్యాశుల్కం గొప్ప నాటకమని నాలాంటివాడు ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు ప్రపంచమంతా చెప్పింది.. ఏ ఒక్క నాటకం ప్రపంచంలోని వివిధ భాషల్లోకి అనువాదం కాలేదు. కన్యాశుల్కమనే తెలుగు నాటకం మాత్రం రష్యా జపాన్, చైనా భాషల్లోకి సైతం అనువాదమైందంటే దానికెంత ఆదరణ ఉందో చెప్పొచ్చు. 130, 140 ఏళ్ల క్రితం రాసినా ఇంతవరకూ దాన్ని మించిన నాటకం మరోటి రాలేదు. రాదు.. ఎప్పటికీ తెలుగులో గొప్ప నాటకం కన్యాశుల్కమే.. తీర్చిదిద్దిన పాత్రలు ఎంతో గొప్పవి.. వేశ్య వృత్తి నీచమైందని అనుకుంటున్న రోజుల్లో వేశ్య వృత్తిలోను మధురవాణి లాంటి గొప్పవాళ్లు ఉంటారని, గొప్ప కులాల్లోను చెడ్డవారుంటారని చూపించారు. దానికి ఎంత లోతుగా వెళ్లి సమాజాన్ని చదివి రాశారో స్పష్టంగా రాశారు. గురజాడ శుద్ధ వ్యవహారిక భాషలో నాటకం రాసి దారి చూపించినా మళ్లీ ఎవరూ అలా రాయలేకపోయారు. మిగతా భాషల్లోకి తర్జుమా చేసినా దాంట్లో మాండలికాల్ని ఎంతవరకూ అనువాదం చేయగలిగారో నాకు అనుమానమే.. సంఘంలో నెలకొన్న కుళ్లుని కడిగిపారేశారు. దాంట్లో రాసిన కుళ్లంతా ఇప్పటికీ ఉంది.. అప్పటికి అగ్రకులాల్లో ఉన్న నీచత్వాన్ని, పోలీసు శాఖని, చట్టాన్ని, దొంగసాధువుల్ని ఎవ్వరినీ వదల్లేదు. పైగా అది చాలా సీరియస్ కథ అయినా దాన్ని చాలా హాస్యభరితంగా రాశారు. ఏ ఒక్క పేజీ చదివినా అద్భుత వ్యంగ్యం, హాస్యం ఉంటుంది. ప్రతీ చిన్న పాత్ర అద్భుతంగా సృష్టించారు. ప్రస్తుతం రంగస్థలం మీద ఆ నాటకం ప్రదర్శిస్తున్నా పూర్తిగా 9 గంటలు ఏకధాటిగా చేయడం కష్టసాధ్యం.. గతంలో అది సినిమా తీసినా సన్నివేశాలు, పాత్రలు మారిపోయాయి. మేము మాత్రం గురజాడ రాసిన కన్యాశుల్కంలో ఒక్క అక్షరం వదలకుండా, ఒక్క అక్షరం చేర్చకుండా కన్యాశుల్కం టెలీ సీరియల్‌ని నా దర్శకత్వంలో చేశాను. అప్పట్లో దానికి తొమ్మిది నంది అవార్డులు వచ్చాయి.



**- రావి కొండలరావు,**
**నటుడు, రచయిత, దర్శకుడు**

# TENTH Mathematics

## Polynomials

> A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form $ax^n$ for any real number 'a' and any whole number 'n'.
>
> *Examples of polynomials:*
>
> i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}x + 5$
>
> iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$



# ప్రతిభ

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + .....$

v) $\sqrt{-2}x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}x^2 + 5x$ is not a real polynomial as the coefficient of $x^2$ is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

### Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}y - 2$

# Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ....... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ....... a_n$ are real numbers and $a_0 \neq 0$.

***In general we write ....***

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

**Q:** Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

**Q:** If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

**Sol:** $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

### Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

**Q:** Write a Quadratic polynomial that has no real zeros.

**Sol:** Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

**Q:** Write a Quadratic polynomial that has one zero.

**Sol:** A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form $ax^2$ has one zero x = 0.

**Q:** Write a Quadratic polynomial with three terms that has no real zeros.

**A:** The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

# BANK EXAMS

## Quantitative Aptitude

# The area of the rectangle...

**Directions (Q.1 - 5):** In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

**1.** What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II
3) Only II & III 4) Any two of the three
5) None of these

**2.** What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III
3) Only II & III 4) All I, II & III 5) None

**3.** What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III
4) Only I & III 5) Only either I or II

**4.** What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III
3) All I, II & III
4) The question cannot be answered even with the information in all the three statements
5) None of these

**5.** In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III
4) The question cannot be answered even with the information in all the three statements.
5) None of these

**6.** The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.
3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

**7.** Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6
4) Cannot be determined 5) None of these

**8.** Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm
4) 15 cm 5) None of these

### Key with Solutions

**1-4;** Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

**2-1;** From I and II we can only find the average ages of the family.

**3-5;** Only either I or II.

**4-3;** Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

**5-3;** We need all three equations to solve the equation.

**6-3;** $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

**7-2;** Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

**8-3;** Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

# కరెంట్ అఫైర్స్

# ప్రతిభ



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

# 'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?

**1.** అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

**2.** 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

**3.** ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

**4.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

**5.** 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

**6.** ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

**7.** రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

**8.** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

**9.** ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

**10.** అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

**11.** ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

**12.** రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

**13.** ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

**14.** 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

**15.** ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

**16.** ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

**17.** ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

**18.** 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

**19.** కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

**20.** 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

**21.** ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

## మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.


**22.** కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

**23.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–ఎ | 6–ఎ | 11–డి | 16–ఎ | 21–ఎ |
| 2–బి | 7–ఎ | 12–ఎ | 17–సి | 22–డి |
| 3–డి | 8–బి | 13–డి | 18–సి | 23–డి. |
| 4–సి | 9–సి | 14–ఎ | 19–డి | |
| 5–బి | 10–బి | 15–సి | 20–డి | |

## మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

# ఇప్పలవలసలో అతిసారం

ఇప్పలవలస(మెరకముడిదాం), న్యూస్‌టుడే: మెరకముడిదాం మండలం ఇప్పలవలస గ్రామంలో అతిసారంతో గ్రామస్థులు బాధపడుతున్నారు. వైద్యం కోసం గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందంటున్నారు. వర్షాకాలంలో ఏటా అతిసారం సోకుతున్నా పంచాయతీ, వైద్యసిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు ఈ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించాలని వారు కోరుతున్నారు.

# 29న స్కూల్‌గేమ్స్ ఎంపికలు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ అండర్-17 క్రికెట్, టెన్నీకాయిట్ అండర్-14, 17 ఎంపికలు ఎంఆర్ స్టేడియంలోను, సాఫ్ట్‌బాల్ అండర్-14, 17 విభాగంలో బొబ్బిలి పారాది పాఠశాలలో ఎంపికలుంటాయని కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. విద్యార్థులు తగిన ధ్రువీకరణ పత్రాలు పట్టుకొని మైదానానికి ఉదయం 9.30గంటలకు హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

# ఏజెన్సీలో భారీ వర్షం

## వట్టిగెడ్డ కుడి కాలువకు స్వల్ప గండి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఏజెన్సీలోని కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జలమయం అయ్యాయి. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వట్టిగెడ్డ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు. ప్రస్తుతం 393 అడుగుల మేర నీరు ఉన్నట్లు చెప్పారు. కుడి, ఎడమ కాలువల నుంచి నీరు భారీగా వెళ్తుండటంతో కుడి ప్రధాన కాలువకు పాత్రునివలస సమీపంలో స్వల్పంగా గండిపడినట్లు అధికారులు తెలిపారు. గరుగుబిల్లి మండలం రావుపల్లిలో ఓ ఇంటి గోడ వర్షానికి కూలడంతో మహిళకు గాయాలయ్యాయి.



రావుపల్లిలో కూలిన ఇంటిగోడ

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

**మధ్యాహ్నం**

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

## ఈటీవీ ప్లస్

**ఉదయం** 11:00 కిక్ రిపీట్

**మధ్యాహ్నం** 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

**సాయంత్రం**

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

**రాత్రి**

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)

★ ఆయుష్ (ఉ.9:30)

★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)

★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)

★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)

★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

# ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

**SVBC** — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

**భక్తి TV** — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

**జీ తెలుగు** — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

**మా** — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

**GEMINI** — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

**HBO** — **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, మధ్యాహ్నం: 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

---

**అన్నదాతలో...** రేపు ఉదయం 6.30 గం.లకు

1. పొద్దుతిరుగుడు సాగు వివరాలు
2. దేశీ ఆవుజాతి 'సాహివాల్' విశిష్టత
3. నర్సరీ చెరువుల్లో చిరు చేపపిల్లల పెంపకం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

**జైకిసాన్‌లో...** నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. దెబ్బతిన్న సర్వేపల్లి కాల్వలు- నీటి ఇబ్బందులు పడుతున్న నెల్లూరు రైతులు
2. ప్రకటనలకే కౌలు రుణ లక్ష్యాలు- క్షేత్రస్థాయిలో కష్టాలు యథాతథం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

# రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

**వేసవి దుక్కులు:** వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

**అంతరపంటలు:** ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్షిస్తుంది.

**ఎర పంటలు:** ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ



చేనులో అమర్చిన పంగల కర్రలు

పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.

**పంగల కర్రల ఏర్పాటు:** పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

**పశువుల పేడ, మూత్రం వాడకం:** పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

**మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం:** మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

# అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్ల దోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

**తెల్లదోమ:** తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్ల దోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

**నివారణ:** పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)



# సంకల్పంతో సాకారం

- క్విట్ ఇండియా స్ఫూర్తితో హరితవిప్లవం
- 2022 నాటికి రెట్టింపు పంట దిగుబడులు
- లాభసాటి వ్యవసాయానికి ప్రత్యేక ప్రణాళిక
- నేడు పార్వతీపురంలో కార్యక్రమానికి శ్రీకారం

న్యూస్‌టుడే, పార్వతీపురం,

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంలో 'భారతదేశాన్ని వీడండి' (క్విట్ ఇండియా) ఉద్యమంలోని సంకల్పబలాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్రప్రభుత్వం 'సంకల్పంతో సాకారం' (సంకల్ప్ సే సిద్ధి) పేరిట వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పునకు కార్యాచరణ రంగం సిద్ధం చేసింది. 2017-22 మధ్య ఐదేళ్ల కాలంలో వ్యవసాయం లాభసాటిగా మార్చడమే కాకుండా, దిగుబడులు రెండింతలు పెంచే ప్రణాళికను కేంద్ర వ్యవసాయశాఖ రూపొందించింది. దీన్ని గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ఈనెల 28న 'సంకల్పంతో సాకారం" కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా కృషివిజ్ఞాన కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. జిల్లాలోని కురుపాం మండలం రస్తాకుంటుబాయిలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో నడుస్తున్న కృషివిజ్ఞాన కేంద్రం 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతను చేపట్టింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, శాసనమండలి, శాసనసభ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల్లో ప్రేరణ కల్పించాల్సి ఉంటుంది.

- మొదటగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సందేశాన్ని చదవి వినిపించి, స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేస్తారు.
- నవభారత సంకల్పం పేరిట రూపొందించిన ప్రతిజ్ఞ చేయించి, అందుకు కార్యోన్ముఖులను చేస్తారు.
- దేశభక్తి ప్రబోధించే గీతాలను ఆలపించడం, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని ప్రజాచైతన్యం తీసుకొచ్చిన సమరయోధుల్లో ఒకరి గురించి వివరించే కార్యక్రమం నిర్వహిస్తారు.

### ఆదాయానికి ఏడు సూత్రాలు

వ్యవసాయరంగ నిపుణుల సహకారంలో కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ వ్యవసాయంలో ఆదాయం రెట్టింపు చేయడానికి ఏడు సూత్రాలను రూపొందించింది. వీటిని క్షేత్రస్థాయిలో అమలుచేయడం ద్వారా 2022 నాటికి రెట్టింపు ఆదాయాన్ని రైతులు పొందే వీలుంటుంది.

### వ్యవసాయోత్పత్తిలో వృద్ధి

ప్రతీ నీటిబిందువును వ్యవసాయానికి అనువుగా ఉపయోగించుకొనేలా చైతన్యపరచడం లక్ష్యంగా తీసుకుంటారు. వ్యవసాయరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్టు అంశాలు, జలసంరక్షణకు, నీటిపారుదల రంగం విస్తరణకు తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తారు.

- రెండో అంశంగా పోషకవిలువలు ఉన్న విత్తనాలపై దృష్టి పెట్టాలనేది లక్ష్యం. భూసారపరీక్ష ఫలితాలు రైతులకు అందజేయడం, వాటికి అనుగుణంగా సూక్ష్మపోషకాలను అందించడం ఇందులోని అంశాలు. రసాయనిక ఎరువులు వాడుకను తగ్గించి, సేంద్రీయ ఎరువులు వైపు అడుగులు వేయడం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గించుకొని ఉత్పత్తిని పెంచే చర్యలకు ఇవి ఉపకరిస్తాయి.

### నష్టాలను అధిగమించేలా..

వ్యవసాయ ఉత్పత్తులు రైతు నుంచి వినియోగదారునికి చేరేలోగానే పాడైపోవడం సాధారణ అంశంగా మారింది. దీనివల్ల రైతులు నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. ఫలసాయాన్ని సురక్షితంగా నిల్వచేయగలిగేలా శీతలకేంద్రాలు, గిడ్డంగులు ఏర్పాటుచేయడం ద్వారా నష్టాలు నివారించే చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.

### విలువ ఆధారిత వృద్ధి

వ్యవసాయ ఉత్పత్తులను గిరాకీ ఉన్న వస్తువులుగా మార్చడం ద్వారా అధిక ధరలను పొందే వీలుంది. ఇందుకు అవసరమైన చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను అనుబంధంగా ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

### కృషి బజార్లు

వ్యవసాయ ఉత్పత్తులను దళారులు ద్వారా కాకుండా నేరుగా రైతు నుంచి వినియోగదారునికి చేరేలా నూతన విపణి విధానాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా కృషిబజార్లు ఏర్పాటు చేస్తున్నారు.

### ఒడుదొడుకులపై దృష్టి

వ్యవసాయరంగం ప్రస్తుతం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. దీన్ని నివారించేందుకు ప్రధానమంత్రి పంటబీమా పథకం ప్రారంభించారు. రైతులు తమ పంట విలువలో 2శాతాన్ని ప్రీమియంగా చెల్లిస్తే.. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రతికూల పరిస్థితులు కారణంగా వాటిల్లే పంట నష్టాన్ని ప్రభుత్వం భరించేలా ఈ పథకం రూపొందించారు. ఫలితంగా రైతులకు ఉపశమనం కలుగుతుంది.. కరవు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా రూపొందించి అమలు చేస్తున్నారు.

### వ్యవసాయంపైనే కాకుండా..

వ్యవసాయ అనుబంధరంగాలను పటిష్ఠం చేయడం ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చు. పూర్వం వ్యవసాయదారులు సేద్యంతో పాటుగా పశుపోషణ, పెరటికోళ్ల పెంపకం, పాడిని కూడా చేపట్టేవారు. అందువల్ల వ్యవసాయం ఫలితాలు ఎలా ఉన్నా, మొత్తం మీద ప్రయోజనకరంగా ఉండేది. ఖాళీ ప్రదేశాల్లో ఉద్యానవనాలు పెంపకం చేపట్టేవారు. మళ్లీ ఈ విధానాలను రైతులు అవలంబించేలా చేయడం ప్రస్తుత 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమం ధ్యేయం.

### నేడు ప్రారంభం...

పార్వతీపురం పట్టణ సమీపంలోని ఉద్యానవన కళాశాలలో సోమవారం భారీ ఎత్తున 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రస్తాకుంటుబాయి కృషివిజ్ఞానకేంద్రం సమన్వయకర్త చైతన్యకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి 200 మంది ప్రజాప్రతినిధులు. 800 మంది రైతులు హాజరవుతారని చెప్పారు. ఇక్కడ కార్యక్రమం శ్రీకారం చుట్టాక.. రైతులంతా ఆదాయ మార్గాలను తెలుసుకోవాలని, ఈ అంశాలను అందరికీ తెలియజేసి, సంకల్పం సాకారానికి సమాయత్తం చేయాలని ఆమె కోరారు.

---



మాట్లాడుతున్న జోగినాయుడు

## వేతన అసమానతలను తొలగించాలి

**విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయుల వేతనాలపై న్యాయస్థాన తీర్పులను అధికారులు అమలుచేయాలని ఏపీటీఎఫ్ 257 జిల్లా గౌరవాధ్యక్షులు జోగినాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వేతన అసమానతలను తొలగించాలన్నారు. జూనియర్లు కంటే సీనియర్లు ఎక్కువ వేతనం పొందాలన్నారు. గుంటూరు జిల్లాలో న్యాయస్థానతీర్పును అమలుచేశారన్నారు. జిల్లాలో అధికారులు అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సంఘ నాయకులు ఎం.రమేష్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతానికి పాఠశాల క్రీడల్లో మొండిచేయి

**పార్వతీపురం, న్యూస్‌టుడే:** జిల్లా పాఠశాల క్రీడల్లో గిరిజనప్రాంతానికి విద్యాశాఖ మొండిచేయి చూపిస్తుందని ఐటీడీఏ క్రీడా సమన్వయకర్త మంతిని వాసుదేవరావునాయుడు ఆరోపించారు. ఆదివారం ఇక్కడ ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖాధికారి వ్యవహారశైలి గిరిజన క్రీడలకు విఘాతం కలిగించేదిగా ఉందని, దీనిపై ఐటీడీఏ పథకనిర్వహణాధికారికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో విలువిద్యలో ఆరితేరిన క్రీడాకారులు వందలాది మంది ఉన్నారన్నారు. గిరిజనసంక్షేమ పాఠశాలల్లో విలువిద్యకు ప్రాధాన్యమిచ్చి సరికొత్త విల్లులు కొనుగోలు చేసిన నిపుణతను అందిస్తున్నట్లు వివరించారు. అయితే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ గేమ్స్‌లో అవకాశం ఇచ్చేలా జిల్లావిద్యాశాఖ ఎంపిక వేదికలను గిరిజన ప్రాంతానికి దూరంగా ఏర్పాటు చేస్తోందని ఫిర్యాదు చేశామన్నారు. గిరిజన విద్యార్థులు వ్యయప్రయాసలకోర్చి ఎంపికలకు హాజరుకాలేక పోతున్నారని, దీనివల్ల వారికి రావాల్సిన అవకాశాలు రావడం లేదని అభిప్రాయపడ్డారు. ఐటీడీఏ పథక నిర్వహణాధికారి జిల్లావిద్యాశాఖ అధికారితో మాట్లాడిన తర్వాత పార్వతీపురంలో ఎంపిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. వాస్తవానికి గుమ్మలక్ష్మీపురంలో ఎంపికలు నిర్వహిస్తే ధర్మలక్ష్మీపురం, తాడికొండ, పి,ఆమిటి, రేగిడి, టిక్కబాయి వంటి ప్రాంతాల్లోని విలుకారులైన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పలుసార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లినా, గిరిజన ప్రాంతానికి న్యాయం చేయడంలేదని ఆరోపించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో విలువిద్య పోటీలకు ఎంపికను నిర్వహించాలని ఆయన డిమాండు చేశారు.



మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ క్రీడా సమన్వయకర్త వాసుదేవరావునాయుడు

## 'ఎల్ఎఫ్ఎల్ పదోన్నతుల నిలిపివేత సరికాదు'

**పార్వతీపురం, న్యూస్‌టుడే:** రాష్ట్రం వ్యాప్తంగా పదవీవిరమణ నేపథ్యంలో ఖాళీ అయిన ఎల్.ఎఫ్.ఎల్. ప్రధానోపాధ్యాయుల స్థానాలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయకపోవడం సరికాదని ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు. ఆదివారం ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కేడర్లలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసినా.. ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎందుకు నిలిపివేశారో వివరణ కూడా లేదన్నారు. దీనివల్ల చాలా మంది సెకెండరీ గ్రేడు ఉపాధ్యాయులు పదోన్నతి అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. అందువల్ల వెంటనే ఈ ప్రక్రియను చేపట్టాలని డిమాండుచేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సేవల నిబంధనలు రూపొందించే సమయంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను, అన్నిశాఖల సూచనలను పరిగణనలోకి తీసుకొని రూపొందించాలని ఆయన కోరారు.

## సూర్యపీఠంలో గణపతి ఆరాధన

**బెలగాం, న్యూస్‌టుడే:** పార్వతీపురం పట్టణ శివారులోని సూర్యపీఠంలో ఆదివారం సౌరదీక్షలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం నిర్వహకులు వేమకోటి నరహరశాస్త్రి అధ్వర్యంలో సౌర రుణ పారాయణం, సూర్య ఉపస్థానాలు, గణేశ మూలమంత్ర జప పారాయణం భక్తులతో జరిపించారు. గణపతి దీపారాధన, సామూహిక స్తోత్ర పారాయణాలు నిర్వహించారు. విశ్వశాంతి కోసం మహర్షులు మానవాళి ఉన్నతికి, సుఖశాంతులకు చూపిన మార్గాలను ఆచరించడం, కులమతాలకు అతీతంగా సమైక్యభావనతో దైవకార్యాలు ఆచరించడం మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక పూజల్లో వి.వివేకనంద, వి.తేజ, వి.ఆదిత్య, రామకృష్ణ వైదిక సహకారాన్ని అందించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.



సూర్యపీఠంలో పూజలు చేస్తున్న భక్తులు

## వచ్చేనెల 26న రైతు మహాజన సభ

**భీమసింగి(జామి), న్యూస్‌టుడే:** జిల్లాలో ఏకైక సహకార చక్కెర కర్మాగారం భీమసింగి షుగర్సు రైతు మహాజన సభ సెప్టెంబర్ 26వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ కర్మాగార మేనేజింగ్ డైరెక్టరు డి.నారాయణరావు ఆదివారం తెలిపారు. ఈ మేరకు కర్మాగార పర్సన్ ఇంఛార్జి, కలెక్టరు వివేక్‌యాదవ్ ఆమోదం తెలిపారన్నారు. ఈ సభకు విజయనగరం జిల్లా నుంచి 14 మండలాలకు చెందిన రైతులు, విశాఖ జిల్లా నుంచి నాలుగు మండలాలకు చెందిన రైతులు మొత్తం 17 వేల మందికి పైగా హాజరవుతారన్నారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వస్తారన్నారు. రైతుల ఆమోదంతో చెరకు మద్దతు ధర, వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలుపుతామన్నారు.

## బాధిత కుటుంబీకులకు పరిహారం అందించాలి

ఏపీ రైతుకూలీ సంఘం, వ్య.కా.సం. డిమాండు

**ఖాసాపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే:** ప్రకృతి వైపరీత్యాల ద్వారా సంభవించే మరణాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారంగా చెల్లించాలని ఏపీ రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు రాంబాబు, వ్య.కా.సం. జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు డిమాండు చేశారు. పిడుగుపాటుకు మృతిచెందిన లక్కవరపుకోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన ఎర్రినాయుడు కుటుంబాన్ని ఆదివారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పిడుగులు పడి మృత్యువాత పడిన వారి సంఖ్య పెరుగుతుందన్నారు. పడక పడక వర్షాలు కురిసి సాగు నీరు కనిపించడంతో పంట పండించుకోవాలనే తపనతో రైతులు పొలాల వైపు పరుగులు తీస్తున్నారన్నారు. ఇటువంటి సమయంలో పిడుగులు పడి మృతిచెందడం బాధాకరమైన విషయమన్నారు. పిడుగుల రాక గురించి అర్ధగంట, ముప్పావు గంట వ్యవధిలో చరవాణిలో సూక్ష్మ సందేశాలు వస్తున్నాయని వీటివల్ల ఫలితం లేకపోతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణం స్పందించి గ్రామాలలో చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబీకులకు పరిహారంగా రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. వీరివెంట సీఐటీయూ నాయకులు తరిణి వెంకటరమణ ఉన్నారు.




కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది

– అబ్దుల్ కలాం

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

## చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

## ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

## చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

## అదిఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a



b




c



# ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



## మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

## మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

## ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

## నవ్వుల జల్లులు!

**టీచర్:** రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

**రాము:** పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



**టీచర్:** ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

**కిట్టు:** రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

**- తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

## సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 3 | | | | 4 | | | |
| | | 4 | 1 | | | | | |
| 1 | | | 9 | | 6 | | 8 | 3 |
| 9 | 7 | | 3 | 2 | | 6 | | |
| | | | | 4 | | | | |
| | | 3 | | 6 | 9 | | 7 | 2 |
| 3 | 5 | | 6 | | 7 | | | 4 |
| | | | | | 2 | 7 | | |
| | | | 8 | | | | 3 | 1 |

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

# అపాయంలో ఉపాయం!

కథ



**ఒ**క చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

**- సంగనబట్ల రామకిష్టయ్య**

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు

**చిలిపి ప్రశ్న:** 'ముద్ర'

**చెప్పుకోండి చూద్దాం:** 1. నోయిడా 2. ముంబయి

**అది ఎవరు:** a

సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 3 | 8 | 2 | 7 | 4 | 9 | 1 | 6 |
| 6 | 9 | 4 | 1 | 8 | 3 | 5 | 2 | 7 |
| 1 | 2 | 7 | 9 | 5 | 6 | 4 | 8 | 3 |
| 9 | 7 | 5 | 3 | 2 | 1 | 6 | 4 | 8 |
| 2 | 6 | 1 | 7 | 4 | 8 | 3 | 5 | 9 |
| 4 | 8 | 3 | 5 | 6 | 9 | 1 | 7 | 2 |
| 3 | 5 | 2 | 6 | 1 | 7 | 8 | 9 | 4 |
| 8 | 1 | 9 | 4 | 3 | 2 | 7 | 6 | 5 |
| 7 | 4 | 6 | 8 | 9 | 5 | 2 | 3 | 1 |


అమ్మాయి వేషంలో ఉన్న శిష్యుడితో లుబ్ధావధానుని పెళ్లి


మధురవాణితో గిరీశం ముచ్చట్లు


కాలిస్తే కావిల్లోనే కాల్చాలోయి.. దీని పొగముందర సాంబ్రాణీయే మూలం అంటున్న గిరీశం.


వెధవ కనబడితే సిగపాయి దీసి చీపురుగట్టతో మొత్తుతాను ఎక్కడ దాచావే అంటూ...


బొంకుల దిబ్బపై చుట్ట తాగుతూ గిరీశం

# నాటికీ... నేటికీ సజీవ చిత్రం

చిత్రకారిణి, లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు గ్రహీత ప్రవల్లిక నారాయణ్ గీసిన చిత్రాలు ఇవి. కన్యాశుల్కం నాటకం ప్రదర్శించి 125 ఏళ్లయిన సందర్భంలో ఆమె గీసిన చిత్రాలు గురజాడ స్వగృహంలోనూ ప్రదర్శనలో ఉంచారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్.


కుటుంబ సమేతంగా పెళ్లికి తరలి వెళ్తున్న అగ్నిహోత్రావధానులు


చిత్రకారిణి ప్రవల్లిక నారాయణ


మీరు కంటనీరు పెడితే నా మనసు కరిగిపోతుందని అంటున్న నాటకంలో పాత్ర

# కలసికట్టుగా పనిచేస్తే అగ్రగామిగా రాష్ట్రం

## జిల్లా తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో కేంద్రమంత్రి అశోక్

బొబ్బిలి, న్యూస్‌టుడే: అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఆదివారం బొబ్బిలి కోటలో జిల్లా తెదేపా విస్తృతస్థాయి సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అశోక్ మాట్లాడుతూ.. అవినీతిని పూర్తిగా తరిమికొట్టాలని, అప్పుడే స్వాతంత్ర్యం పూర్తిగా సిద్ధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల తీరు బాధాకరంగా ఉందన్నారు. వేలాది కోట్లు లూటీ చేసి బెయిల్‌పై బయటకు వచ్చిన వ్యక్తి మనకు ప్రతిపక్షనేతగా ఉండడం దురదుష్టకరమన్నారు. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు వద్దంటారని.. రాయలసీమ, కృష్ణాడెల్టాకు సాగునీరు తీసుకువెళ్లడం వారికి ఇష్టముండదని ఎద్దేవా చేశారు. పార్టీ సమావేశాల్లో కార్యకర్తలు, నాయకులు ఇచ్చిన సూచనలు, సలహాలను పరగణనలోకి తీసుకుంటామని ఆయన చెప్పారు. గనులశాఖామంత్రి సుజయ్‌కృష్ణరంగారావు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో వైకాపా అవాస్తవాల ప్రచారంతో ప్రజలను తప్పుతోవ పట్టించిందన్నారు. అభివృద్ధే మంత్రంగా తెదేపా ప్రజల ముందుకు వెళితే.. వైకాపా అసత్య ప్రచారాలకే పరిమితమైందన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఇదే తరహా ప్రచారాన్నే చేపడుతున్నారన్నారు. ప్రజలు విజ్ఞులైనందున ఇవన్నీ గ్రహిస్తారన్నారు. గ్రామస్థాయిలో తెదేపాకు వెన్నుదన్నుగా ఉండాల్సింది కార్యకర్తలేనన్నారు. . ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్సీ చిరంజీవులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. నాటి నందమూరి నుంచి నేటి చంద్రబాబు వరకు పార్టీ క్రమశిక్షణతో ముందుకు వెళుతోందని చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి మృణాళిని తెదేపా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు తూముల భాస్కరరావు, ఎల్ ఎల్ నాయుడు పార్టీ సంక్షేమ కార్యక్రమాలపై మట్లాడారు. సీనియర్ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు, పార్టీ కార్యదర్శి ఐవీపీ రాజు, మాజీ ఎమ్మెల్యే ఆర్‌పిభంజ్‌దేవ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెంటు లక్ష్మునాయుడు, సీనియర్ నేతలు శోభాహైమావతి, బేబినాయనతో పాటు పలువురు నాయకులు వేదికపై మాట్లాడారు. ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, తూముల అచ్యుతవల్లి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రులు, నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


తెదేపా జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి అశోక్

## ప్రజల్లోకి పథకాలు తీసుకెళ్లలేకపోతే ఇబ్బందే..

- 10లోగా బూత్ కమిటీలు పూర్తి చేయాలి
- జిల్లా తెదేపా సమన్వయ కమిటీ సమావేశం

బొబ్బిలి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లకపోతే ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని జిల్లా తెదేపా సమన్వయ కమిటీ అభిప్రాయ పడింది. ఆదివారం బొబ్బిలి కోటలో కమిటీ సభ్యులు తొలిసారిగా సమావేశమయ్యారు. కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణరంగారావుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పార్టీపరంగా కార్యక్రమాలు, ప్రభుత్వ పరంగా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. ఇందులో చేయాల్సినవి, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ జరిగింది. పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లడంతో కాస్త వెనుకంజ వేస్తున్నామని కొంతమంది నాయకులు అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ విషయంలో తాత్సారం చేయకుండా తొలుత కార్యకర్తలను చైతన్యపరచాలని కేంద్రమంత్రి అశోక్ సూచించినట్లు సమాచారం. జిల్లాలో 2,100 పై చిలుకు బూత్ కమిటీలు వేయాల్సి ఉన్నప్పటికీ 100 మాత్రమే పూర్తయ్యాయి. వీటి ఏర్పాటులో ఎందుకు జాప్యం జరిగిందో చర్చించారు. వచ్చేనెల 10లోగా కమిటీల ఏర్పాటు పూర్తిచేయాలని మంత్రి అశోక్ ఆదేశించారు. పార్టీ ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలకు హాజరుశాతం తక్కువగా ఉంటుందని అలా గాకుండా శతశాతం ఉండేలా చూసుకోవాలని నాయకులు సూచించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయని, ఖరీఫ్ కాలంలో రైతులకు అన్నివిధాలుగా సహకరించేందుకు ముందుండాలని నిర్ణయం తీసుకున్నారు. తక్కువ వర్షపాతం నమోదైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని సూచనలు ఇచ్చారు.

## పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి 8 మందిని గాయపర్చింది. ఆదివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఎస్సీకాలనీ ప్రకాశం మార్కెట్ వద్ద ప్రారంభించి వరుసగా జాలారివీధి, పందిరప్పన్న కూడలి, శ్రీనివాసాకాలనీ, ఆకులడిపో ప్రాంతాల్లో ప్రజలపై దాడి చేసింది. చివరకు ఎస్సీ కాలనీ యువకులు వెంటాడి కొట్టి చంపేశారు. ఈ సమయంలో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పిల్లలను బయటకు పంపకుండా ఇళ్లలోనే ఉంచారు. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారిలో పందిరప్పన్న కూడలికి చెందిన అయిదేళ్ల జొన్నవలస ప్రణతి, ఎస్సీకాలనీ ప్రకాశం మార్కెట్‌కి చెందిన మద్దిల సత్యనారాయణ, ఎరుకుల అప్పారావు, ఆకులడిపోకు చెందిన కనకల ప్రభు, జాలారివీధికి చెందిన బెహరా శ్యామ్, ఎస్సీ కాలనీకి చెందిన కర్రి అప్పారావు, కోలా సురేష్, శ్రీనివాసా కాలనీకి చెందిన బసవబోయిన శంకర్రావు ఉన్నారు. వీరందరూ స్థానిక సామాజికాసుపత్రిలో చికిత్స పొందారు. పట్టణంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. 25 నుంచి 30 కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లమీద, వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. వీటిని అరికట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఎవరో ఇవ్వాల్సిందేనా?

(మొదటిపేజీ తరువాయి) ఉన్న విద్యార్థులకు అవస్థలు తప్పకపోగా, కొత్తవారు చేరేందుకు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం, పార్వతీపురం, కొత్తవలస, బలిజిపేట కళాశాల బాలుర వసతిగృహాలు, గజపతినగరం, కొత్తవలస. పార్వతీపురం, విజయనగరం బాలికల వసతిగృహాల పరిస్థితి అధ్వానంగా ఉంది.

### సరకంతా అప్పే....

నెలరోజుల కిందట ప్రారంభించిన వసతిగృహాలకు సంబంధించి వసతులు ఏమాత్రం లేవు. భోజనాలు పెట్టేందుకు బియ్యం అప్పులు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న ఎనిమిది కళాశాల వసతిగృహాల నుంచి విజయనగరం, పార్వతీపురం, ఎస్.కోట ప్రాంతాల్లో బియ్యం అప్పు తీసుకువచ్చి నడిపిస్తున్నారు. చీపరుపల్లి, గజపతినరం బాలుర వసతిగృహాలకు, గజపతినగరం బాలికల వసతిగృహానికి గజపతినగరం పాఠశాల ఎస్సీ బాలిక వసతిగృహం నుంచి బియ్యం అప్పుగా ఇచ్చారు. నెలరోజులుగా బియ్యం నిల్వలు అందజేయకపోగా, విద్యార్థులు ఉండేందుకు వసతి అంతంతమాత్రంగానే ఉంది. గజపతినగరం ఎస్సీ బాలికల వసతిగృహంలోనే కళాశాల బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాల బాలికల వసతికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కళాశాల వసతిగృహంలో 23 మంది చేరగా, అప్పటికే ఉన్న పాఠశాల బాలికలు 80 మంది కలిపి ఇబ్బందులు అధికమవుతున్నాయి. గజపతినగరం, చీపురుపల్లిలో గల గతంలో ఉన్న బాలుర వసతిగృహాల్లోనే కళాశాల బాలుర వసతిగృహాలు నిర్వహించడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పార్వతీపురం బాలికల వసతి గృహం ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. సిబ్బంది తగినంత మంది లేకపోగా, వారికి వంటపాత్రలు సరిపోవడం లేదు. ఎస్.కోట, కొత్తవలస, విజయనగరం, బలిజిపేటలలో ఇదే పరిస్థితి ఉంది.

### ఆసక్తి చూపని విద్యార్థులు..

కొత్తగా ఏర్పాటు చేసిన 10 ఎస్సీ బాలుర, బాలికల కళాశాల విద్యార్థుల వసతిగృహాల్లో పెద్దగా చేరికలు లేవు. గజపతినగరం బాలుర వసతిగృహంలో 20 మంది, బాలికల వసతిగృహంలో 23 మంది, పార్వతీపురం బాలికల వసతిగృహంలో 22 మంది ఉండగా, కొత్తవలస బాలికల వసతిగృహంలో ముగ్గురు చేరి ప్రస్తుతం ఇద్దరే ఉన్నారు. చీపురుపల్లి బాలుర వసతిగృహంలో 20 మంది, ఎస్.కోట బాలుర వసతిగృహంలో 11 మంది, బాలికల వసతిగృహంలో 9 మంది, కొత్తవలస బాలుర వసతిగృహంలో 20 మందికి తక్కువగానే చేరారు. వసతిగృహాలు ఏర్పాటు ఆగస్టు ఒకటో తేదీన ప్రారంభించడం, అప్పటికే విద్యార్థులు ఇతర వసతిగృహాల్లో చేరడంతో వారిని రప్పించేందుకు అవస్థలు పడుతున్నారు. కళాశాలలకు వెళ్లి తగిన ప్రచారాన్ని ఇవ్వలేదు. ఎక్కువ మంది రాకపోవడంతో సమస్యలు తీర్చడానికి, ఉపకార వేతనాలు మంజూరయ్యే వరకు పెట్టుబడులు పెట్టేందుకు వసతిగృహ సంక్షేమాధికారులు వెనుకంజ వేస్తున్నారు. కేవలం నడిపిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రతి వసతిగృహంలో 90మంది ఎస్సీ విద్యార్థుల, పది మంది ఎస్టీ విద్యార్థులు చేరే అవకాశం ఉంది. వసతిగృహాలకు ఒక సంక్షేమాధికారి, ఒక వంట మనిషి, లేదా సహాయకుడిని మాత్రమే కేటాయించారు. వీరితో పాటు సంక్షేమాధికారులు వేరొక వ్యక్తిని సహాయకులుగా నియమించుకున్నారు.

### అన్ని సౌకర్యాలు కల్పిస్తాం...

కళాశాల వసతిగృహాలను ప్రస్తుతం గతంలో పాఠశాల వసతిగృహాలు మూసివేసిన భవనాల్లో పలుచోట్ల ప్రారంభించాం. మరికొన్ని చోట్ల ప్రైవేటు భవనాల్లోను, బాలికల వసతిగృహాల్లో వసతి ఉన్న చోట ప్రారంభించాం. అక్కడ ఉండే సమస్యలను గుర్తించాం. వాటిని సరిచేసి సౌకర్యాలు కల్పిస్తాం. ప్రస్తుతం బియ్యానికి సంబంధించి నివేదికలు సిద్ధం చేశాం. కొంత బియ్యాన్ని మిగిలిన వసతిగృహాల నుంచి అప్పుగా ఇచ్చే ఏర్పాటు చేశాం. అన్ని కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు తెలియజేసి చేర్పించాలని సంక్షేమాధికారులకు తెలియజేశాం. ఉపకార వేతనాలతో పనిలేకుండా ముందుగానే సరకులు అందించే ఏర్పాటు చేస్తున్నాం.

**- సునీల్‌రాజ్‌కుమార్, ఉపసంచాలకులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ**

# వినూత్న పాఠానికి.. విశిష్ట పురస్కారం!

● బొంతలకోటికి రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ● సామాజిక చైతన్యం, బోధనలో సరికొత్త ఒరవడితో గుర్తింపు



హార్మోనియంతో పాటలద్వారా విద్యార్థులకు బోధిస్తున్న శంకరరావు

**గజపతినగరం, న్యూస్‌టుడే:** అత్యుత్తమ సేవలకు ఉపాధ్యాయులకు అందించే రాష్ట్రపతి అవార్డుకు గజపతినగరం మండలం గంగచోళ్లపెంట జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన సాంఘికశాస్త్ర సహాయకులు బొంతలకోటి శంకరరావు ఎంపికయ్యారు. ఈయనకు సెప్టెంబరు 5న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులమీదుగా పురస్కారం లభించనుంది. ఈయన విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధించడం, సామాజిక, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు పాటలు, పద్యాలు, ఇతర గ్రామీణ కళల ద్వారా ప్రచారం నిర్వహించడంతో సమాజిక అంశాలపై శ్రద్ధ కనపరుస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పర్యావరణం, ఇతర అంశాలపై తన వాణి వినిపించారు.

## కళారూపాలతో బోధన..

ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు సాంఘికశాస్త్రంలో కళారూపాలపైన జానపదం, నృత్యం, కోలాటం, పాట, బుర్రకథ, వీధినాటకం, ఏకపాత్రాభినయాలతో విద్యార్థులకు బోధిస్తూ, హార్మోనియం, గిటారు, కీబోర్డు వంటి వాటితో సులువుగా అర్థమయ్యేలా చెబుతుంటారు. దీని వల్ల విద్యార్థులకు భయం పోయి, ఒత్తిడి తగ్గుతుందని ఆయన అంటుంటారు. కళారూపాలతో బోధన, పాటలతో పాఠాలు, సాంఘికంలో సరిగమలు వంటి సీడీలను రూపొందించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈయన పాఠ్యాంశాల రచయితగానూ వ్యవహరించారు. అలాగే, అంతర్జాతీయంగా జరిగిన సదస్సుల్లో పాల్గొని జీవవైవిధ్యం- పర్యావరణ పరిరక్షణ కృషికి యుఎన్‌ఓ గుర్తింపు పొందారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో అక్షరమే ఆయుధం సీడీని రూపొందించి బంగారు పతకాన్ని పొందారు.



బొంతలకోటి శంకరరావు

## సామాజిక సేవా రంగాల్లో...

ఈయన సామాజిక సేవారంగాల్లో చిన్నతనం నుంచి పాల్గొంటూనే ఉన్నారు. కళలతో గ్రామాల్లో నిరక్షరాస్యత రూపుమాపడం, సారా, మద్యపాననిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవస్యకత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, రైతులకు అర్థమయ్యేలా ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయసాగుపై అవగాహన కల్పించేందుకు జట్టు సంస్థతో కలిసి కళారూపాలతో సీడీలు, పుస్తకాలు తయారుచేశారు. ఈయన ఇప్పటి వరకు 14 పుస్తకాలు రాయగా, వాటిలో 12 పుస్తకాలకు సీడీలు తయారు చేశారు. అలాగే, ఈయనకు ఇప్పటి వరకు జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు 149 అవార్డులు లభించాయి. 13 ఏళ్లలో గేయకవిగా గుర్తింపు పొందారు. విద్య, వైద్య, వైజ్ఞానిక రంగాల్లో 3 వేల పాటలు, 70 బుర్రకథలు, 24 నాటికలు రూపొందించారు.

★ **పలువురి అభినందన:** శంకరరావుకు ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రపతి అవార్డు రావడంతో పలువురు అభినందనలు తెలిపారు. కలెక్టర్ వివేక్‌యాదవ్, విద్యాశాఖాధికారి ఎస్.అరుణకుమారి, ఉపవిద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, జాతీయ అవార్డు సంఘం అధ్యక్షులు చౌదరి రాధాకృష్ణ, చైతన్యభారతి వ్యవస్థాపక అధ్యక్షులు బీఎస్సార్‌మూర్తి, గంగచోళ్లపెంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.కృష్ణంనాయుడు అభినందించారు.

# నేడు కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాలు

● ర్యాలీ, స్మారక భవనంలో రజత ఫలకం, ఉత్సవ సావనీరు ఆవిష్కరణ

● హాజరుకానున్న ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు

**విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే:** మహాకవి, నవగయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటకం కన్యాశుల్కంకు ఈ ఆగస్టు నెలతో 125 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ జాతీయ ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా విజయనగరంలో పలు కార్యక్రమాలను జిల్లా సాంస్కృతిక మండలి సహకారంతో సోమవారం నిర్వహిస్తోంది. ఉదయం 10 గంటలకు పట్టణంలోని సత్యలాడ్జి కూడలి నుంచి గురజాడ స్మారక భవనం వరకు ప్రదర్శన నిర్వహిస్తారు. గురజాడ విగ్రహానికి ప్రముఖులు నివాళుల ర్పించిన అనంతరం ర్యాలీ నిర్వహిస్తారు. 11 గంటలకు గురజాడ స్మారక భవనంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు గుర్తుగా రజత ఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం అదే భవనంలో కన్యాశుల్కం జాతీయ ఉత్సవాలపై రూపొందించిన సావనీరును ప్రముఖులు ఆవిష్కరించనున్నారు. ఈ ర్యాలీలో, రజత ఫలక, సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయభాస్కర్, జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ బి.లఠ్కర్, మొజాయిక్ సాహిత్య సంస్థ ప్రతినిధి రామతీర్థం తదితరులు పాల్గొంటారు. జిల్లా, పట్టణంలోని సాహితీవేత్తలు, రచయితలు, కళాకారులు, గురజాడ అభిమానులు, పట్టణ ప్రజలు అంతా పాల్గొనాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ కోరారు.

## స్నేహలత మురళికి ఎలియన్స్‌క్లబ్
# జీవిత కాల సాఫల్య పురస్కారం



**విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే:** ప్రముఖ జానపద గాయని, వర్ధమాన సంగీత దర్శకురాలు, వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి ముని మనుమరాలు స్నేహలత మురళికి ఎలయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకటో తేదీన జీవితకాల సాఫల్య పురస్కారం ప్రదానం చేయనుంది. ఈ మేరకు ఎలియన్స్ క్లబ్ నుంచి ఆహ్వానం అందింది. గతంలో ఈ పురస్కారాన్ని వోలేటి పార్వతీశం, ద్వా.నా.శాస్త్రి స్వీకరించారు. ప్రముఖ రచయిత, కవి గిడుగు రాజేశ్వర్రావు, ప్రముఖ జానపద గాయని గిడుగు లలిత కుమార్తె స్నేహలత మురళి. బతుకమ్మ, గొబ్బి పాటలతో పాటు రాయలసీమ దంపుడు పాటలు పాడటంలో ఈమె సిద్ధహస్తురాలు.

# కరాటే పోటీల్లో పతకాలు

**కొత్తవలస, న్యూస్‌టుడే:** ఈ నెల 19, 20వ తేదీల్లో విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో యునైటెడ్ షోటోకాన్ కరాటే డు ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్వహించిన రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్-17 పోటీల్లో విజయనగరం జిల్లా తరపున పాల్గొన్న కొత్తవలస, జామి, పెందుర్తి ప్రాంతాలకు చెందిన 21 మంది విద్యార్థులు పతకాలు సాధించారు. కట, కుమితే విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో పదిమంది బంగారు, అయిదుగురు వెండి, ఆరుగురు కాంస్య పతకాలు సాధించారని వీరికి కరాటే శిక్షణ ఇచ్చిన యునైటెడ్ షోటోకాన్ కరాటే డు ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.లక్ష్మణరావు, శిక్షకులు ఎం.గౌరీశంకర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. బంగారు పతకాలు సాధించిన వారిలో పి.వంశీకృష్ణ, జి.ఆర్య, ఎ.సాయిప్రణిత, కె.పి.ఆదర్శవర్మ, సీహెచ్ హేమంత్‌రాజ్‌కుమార్, కె.శ్రేయ, ఎన్.కుసుమశ్రీ, టి.భార్గవి, వి.శ్రీదేవి, ఎస్.వెంకటరావు ఉన్నారని వివరించారు. కె.మోన్యా, కె.సోన్యా, సీహెచ్ మోహన్, ఎల్.రోహన్, వి.నాగవిజ్ఞ రజత పతకాలు సాధించారని తెలిపారు. కాంస్య పతకాలు సాధించిన వారిలో ఎస్.అజేయ్, ఎ.గౌతంప్రణయ్, ఎస్.బాలకృష్ణ, ఆర్.సాయికృష్ణవంశీ, ఎన్.షన్ముఖప్రియ, పి.లావణ్య ఉన్నట్లు వివరించారు. ఈ మేరకు వీరికి పతకాలతో పాటు, ధ్రువపత్రాలు నిర్వాహకులు అందజేశారని చెప్పారు.



శిక్షకుడు లక్ష్మణరావుతో కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

# ప్రిన్సిపల్ రమాదేవి సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీ చేసిన సంస్థ కార్యదర్శి

**విజయనగరం కోట, న్యూస్‌టుడే:** నెల్లిమర్ల ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.వి.రమాదేవిని సస్పెండ్ చేస్తూ ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కల్నల్ వి.రాములు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనే కలెక్టరు వివేక్ రమాదేవిని సరెండర్ చేశారు. ఈయన నివేదిక ఆధారంగా రాములు సెస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లిమర్ల సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో గతంలో ఆరో తరగతి విద్యార్థి ఎ.నీలిమ జ్వరంతో బాధపడుతున్నా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమాదేవి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే విద్యార్థి మృతి చెందిందని అధికారులు నిర్ధారించారు. తాత్కాలిక ఆరోగ్య పర్యవేక్షకురాలిగా పనిచేస్తున్న వై.నాగమణి, హౌస్ టీచర్‌గా పనిచేస్తున్న బి.వి.విష్ణుప్రియలను ఇప్పటికే విధులు నుంచి తొలగిస్తూ కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. రమాదేవి స్థానంలో ఇన్‌ఛార్జిగా అధ్యాపకురాలు శ్రీదేవిని నియమించారు.



## ఉత్సాహంగా తైక్వాండో పోటీలు



పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

**విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే:** క్రీడా శాఖ, ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం భాష్యం పాఠశాలలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వంద మంది వరకు క్రీడాకారులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భాష్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు అందజేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి 29న బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు కె.బాలాజీ, అనిత, దేవి తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీ

### కొనసాగుతున్న హ్యాండ్‌బాల్ పోటీలు

**కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే:** కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న 28వ ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. బాలికల విభాగం అండర్-14లో కొప్పల్ జట్టు కాలికట్‌పై 07-06తో విజయం సాధించింది. అండర్-17 విభాగంలో తూర్పుగోదావరి జట్టు ఉత్తర కనడాపై 03.02 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. అండర్-19లో ఎర్నాకులం జట్టు ఉత్తర కనడాపై 09-02 తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. బాలుర విభాగం అండర్-14లో ఉత్తర కనడ జట్టు మెదక్ జట్టును 25-24 తేడాతో, తూర్పుగోదావరి జట్టు హసన్ జట్టును 20-08, అండర్-17 విభాగంలో కొప్పల్ జట్టు మెదక్‌ను 14-12, తూర్పుగోదావరి జట్టు ఎర్నాకులం జట్టును 17-05, అండర్-19 విభాగంలో ఉత్తర కనడ జట్టును 17-11, హసన్ జట్టు 15-09 పాయింట్ల తేడాతో ఎర్నాకులం జట్టును ఓడించి ఫైనల్‌కు చేరుకున్నాయి. సోమవారం ముగింపు కార్యక్రమం ఉంటుందని, కలెక్టరు చేతుల మీదుగా విజేతలకు బహుమతుల పంపిణీ ఉంటుందని ప్రధానాచార్యులు అంజయ్య తెలిపారు.



తలపడుతున్న బాలికలు